మహాత్ముని ఖద్దరు తత్వం
—2-వ పేజీ

అన్యరాష్ట్రాలకు
చేనేతవస్త్రముల ఎగుమతి
—2-వ పేజీ

ఆంధ్రపత్రిక.

అమెరికా సభలో అల్లరి
—2-వ పేజీ

కర్నూలు జిల్లా
ఆహారస్థితి
—3-వ పేజీ

316406

The Andhra Patrika, Madras. | Regd. No. 1118 | Vol 32. | WEDNESDAY, 6th June, 1945. | No. 55. | వెల ఒకఅణా. | Founder : K. Nageswara Rao.

"ఫ్రిస్కో సభలో ప్రతిష్టంభన సర్వత్రా వ్యాపిస్తున్నది"

ఢిల్లీకి వేవెల్ ఆగమనం

పార్లమెంటు రద్దయేలోపుగా వేవెల్ బ్రిటిష్ ప్రభుత్వాల ప్రకటనలు?

న్యూఢిల్లీ, జూన్ 5: రాజప్రతినిధి దంపతులు నేటి మధ్యాహ్నం 1.35 కు ఇక్కడకు చేరినారు. (ఆ. ప్రె)

కరాచీ, జూన్ 4 వైస్రాయి వేవెల్ దంపతి సమేతంగా ఈ రోజు భారత దేశానికి తిరిగి వచ్చారు. ఇతడు ఈ దేశం వదలి వెళ్లి దాదాపు పదివారాలైంది.

లార్డు వేవెల్ దిల్లీసాగానే కనుపించాడుక్కి ప్రయాణంచేసి వచ్చిన సముద్ర విమానమునుంచి దిగే దిగగానే, మంచిహోసం చేశాడు. విమానాశ్రయంవద్దకు వెళ్లిన పెద్దలు వేవెల్‌ను సన్మానించారు. విమానం రాత్రి 8-15 గంటలకు దిగింది.

వైస్రాయి వేవెల్ సెంట సర్ ఇవాన్ జెంకిన్స్ (కార్యదర్శి) కూడా వున్నాడు సింధురాష్ట్రీ గవర్నర్ సర్ హ్యూజా, మేజర్ జనరలు రిచర్డసన్ తదితరులు వేవెలును సన్మానించారు. వైస్రాయి ఈ రాత్రి ఈ రాష్ట్రప్రభుత్వ భవనంలో గడుపుతారు.

బ్రిటిష్ ప్రభుత్వ ఆహ్వానంపై లార్డ్ వేవెల్ మార్చి 21 వ తేదీన లండన్ కు బయలుదేరి వెళ్లాడు. జర్మనీ పతనానంతరం జపానుపై యుద్ధవిజృంభణకు భారత దేశాన్ని ప్రధానాశ్రయంగా చేసే విషయమై సంప్రతించడానికి తదితర సమస్యలను గురించి చర్చించడానికి వేవెల్‌ను లండను పిలిపించినట్లు అప్పుడు అధికార ప్రకటన వెలువడింది. యూరప్‌యుద్ధం తెలవని తలంపుగా మే 7-వ తేదీనే సమాప్తమైనందున వేవెల్ ఇన్నిరోజులు సమాలోచనలు జరపవలసివచ్చి వుంటుంది.

త్వరలో బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటన

బ్రిటిష్ పార్లమెంటు వచ్చే వారం రద్దయిపోతుంది. ఈ లోపుగానే బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ విషయమై తమ విధానాన్ని గురించి ఒక ప్రకటన చేయవచ్చునని లండన్‌లోని రాజకీయవర్గాల వారు అభిప్రాయపడుతున్నట్లు రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ టైటన్ వ్రాస్తున్నాడు. ఆదేమాదిరి ప్రకటనను వైస్రాయి కూడా అదే సమయంలో చేస్తాడు.

ఇప్పటికి పది సంవత్సరాలనుంచీ పని చేస్తున్న బ్రిటిష్ పార్లమెంటు శుక్రవారం నాడు రద్దవుతుంది. ఆ తేదీలోపుగా బ్రిటిష్ప్రభుత్వ ప్రకటన వెలువడనట్లయితే జూలైలో సెలవుఖరున కొత్త పార్లమెంటు ఏర్పడేవరకూ ప్రకటన చేయడానికి వీలుండదు. లార్డ్ వేవెల్ రిక్తహస్తాలతో వెళ్లలేదని రాజకీయవర్గాలు భావిస్తున్నారు. వైస్రాయి తన ప్రతిపాదనలను గురించి తక్షణమే కార్యవర్గంతోను రాజకీయ నాయకులతోనూ చర్చిస్తాడని కూడా తెలుస్తున్నది.

ప్రతివివాదగ్రస్త విషయమై చిక్కు ఏర్పడుతున్న సూచన

"వీటో" సమస్యనుగురించి స్టాలిన్‌కు బ్రిటన్, అమెరికాల లేఖ?

ప్రధాని చర్చిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడు

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 4: శాన్‌ఫ్రాన్సిస్కో సభా వ్యవహారములలో బహిరంగంగా యేర్పడిన ప్రతిష్టంభనము ఒక్క పెద్ద రాజ్యముల వీటో అధికారమునకు సంబంధించిన తగాదాకు మాత్రమేగాక యితర వివాదగ్రస్తములగు విషయములకుగూడ వ్యాపించినది, అని రాయిటర్ ప్రత్యేక విలేఖరి స్టాన్లీ బర్చ్ తెలుపుచున్నాడు.

సోవియటు ప్రతినిధులలో ముఖ్యుడగు సోబూలేవ్ గారిని హఠాత్తుగా మాస్కో పిలిపించుటవల్ల ప్రతినిధులు కలవరము జెందియున్నారు. సభ విజయవంతముగా జరుగుటకు ఒడంబడిక అత్యవసరమైయుండ గతవారాంతమున రష్యా ప్రతినిధులును, ఇతర మిత్రదేశముల ప్రతినిధులును సమగ్రంగా గావించిన చర్చలు ఒడంబడికకు యేమాత్రము సాధనభూతము కాలేదు.

ముఖ్య ప్రతినిధుల క్రొత్తశాఖయొకటి నేటి మధ్యాహ్నము జరుగునట్లు నిర్ణయింపబడినది. అప్పటికి సోవియటు ప్రభుత్వమువారి 'అచంచలంగా నిలుచు' నిర్ణయము విషయమై బ్రిటిషు, ఫ్రెంచి రాయబారవర్గములకు తమ ప్రభుత్వముల నుండి సమాధానములు చేరునని ఆశింపబడుచున్నది.

సభలో ఒడంబడిక కుదురుటకు ముఖ్య అడ్డంకిగావున్న ఈ వీటో సమస్యపైమాత్రకపు రాజ్యములవారును, చిన్నరాజ్యములవారును మొండిపట్టుపట్టుచున్నారు.

స్టాలిన్‌కు బ్రిటన్ అమెరికాల సమష్టి లేఖ

వీటో అధికారం విషయమై ప్రపంచ భద్రతాసభలో యేర్పడిన తగాదాను గూర్చి ప్రెసిడెంటు ట్రూమెను ఆంగ్ల ప్రధాని చర్చిల్ గారలు సమష్టిగామార్షల్ స్టాలినుకు లేఖపం పెదరని యిచ్చట చెప్పుచున్నారు.

వీటో సమస్యాపరిష్కారము విషయమై యిప్పుడు చర్చిల్ గారు స్వయముగా శ్రద్ధవహించుచున్నారని తెలియుచున్నది. రష్యావారి వాదమునుగూర్చి ఆయనవద్ద నుండి ప్రత్యుత్తరము వచ్చునని 5 పెద్ద రాజ్యముల రాయబారవర్గములవారు వేచియున్నారు. రెండు పెద్ద రాజ్యముల వారు యిట్టి లేఖను మాస్కో పంపే యెడల వారు లేఖలో వివిధ రాజ్యాల వారికి ఐకమత్యము పరమావసరమని తెలిపెదరు. పరమావశ్యకమగు ఈ ఐకమత్యం యెడుట వీటో సమస్యకుగల ప్రాముఖ్యమును వివరింప బ్రయత్నించెదరు. వీటోకు నిష్కర్షగా వ్యాఖ్యానము చేయవలెనని పట్టుబట్టిన యెడల సభవారు చార్టరును అంగీకరించు అవకాశము వుండదని వారు తెలిపెదరు, అని యిచ్చట ఊహించుచున్నారు.

ఈ వివాదము నిష్పక్షపాతమగు మరోఘట్టములో ప్రవేశించుటకు ఒకటి రెండు రోజులు ఆలస్యమగునని తెలియుచున్నది. ఈ తగాదా విషయమై జరుగుచున్న చర్చలు శాంతభావమునను, పరస్పర సుహృద్భావమునను జరుగుచున్నవని విషయజ్ఞులు చెప్పుచున్నారు.

రాయిటర్

కార్యవర్గ సభ్యులు

సిమ్లా జూన్ 4: వైస్రాయి కార్యవర్గసభ్యులందరూ నేడు ఢిల్లీకి బయలుదేరి వెళ్లినారు.

"ప్రధాని చర్చిల్ తనమాటలు తానే దిగమింగుతున్నాడు"

"రెనాల్డ్స్ న్యూస్"లో లాస్కి ఖండన: టోరీలుగెలిస్తే ఉపద్రవమని సూచన

లండను, జూను 4: "టోరీ పార్టీ టోరీ బురఖాలో ముఖం చాటువేస్తున్నది. వేలతరబడిగాతన్న సిపాయీలుకి అదవారికి ఓటులేకుండా చేసి, చర్చిలు తానే 1944 లో అన్నమాటలు దిగమింగుతున్నాడు." అని లేబరు పార్టీ కొత్త వైర్మన్ హెరాల్డు లాస్కి ఎన్నికలగురించి రేనాల్డున్యూస్‌లో ఘాటైనవ్యాసంవ్రాశాడు. "టోరీలు నెగ్గితే బ్రిటనులో పర్యవసానం దారుణంగా ఉంటుంది. అంతర్జాతీయ వ్యవహారాలు విషమిస్తవి వీళ్ళు నెగ్గితే భారత సమస్య పద్దవిని సమాధాన పరిష్కారమయే స్థితి తప్పిపోవటమే కాదు. ఇంకా ఉపద్రవం ఉన్నది. యూరప్ అంతటను, ఆసియా పశ్చిమఖండంలోను సంఘ విప్లవం కొత్తది ముంచుకోవస్తున్నది ప్రజాబాహుళ్యపు మనస్సుకు అప్పుడే అంతా సిద్ధమైనట్లనిపిస్తున్నది. ఇది సిద్ధించకుండా పీటీ కొట్టవలనని ధ్యానం చేస్తున్నారు. అందుకనే చర్చిలుకు చక్రాసు అవుతున్నారు. అందుకనే వాళ్ళ రష్యా ద్వేషం బాహాటంగా వెల్లడి అవుతున్నది." మనకు వివేకముంటే మానవలోకపు సంక్షేమము ఊహగొడతాము. పౌరులకు స్వాతంత్ర్యం లభిస్తుందనే సత్యం తెలియజెప్పవలసి ఉన్నది." అని లాస్కీ ముగించాడు.

జె.బి. ప్రీస్ట్లీ పోటీ

కెంబ్రిడ్జి, జూన్ 4: బ్రిటిషు యూనివర్సిటీ నియోజకవర్గం నుంచి ప్రఖ్యాత ఆంగ్ల నవలాకారుడు జె. బి. ప్రీస్ట్లీ పార్లమెంటు ఎన్నికలలో స్వతంత్రసంఘ అభ్యర్థిగా పోటీచేస్తున్నాడు. భారతస్వాతంత్ర్య సమస్యపట్ల ఊరకయితే సానుభూతిని తెలుపుతూ ఇటీవలనే గళప్రకటనచేశాడు. కెంబ్రిడ్జి యూనివర్సిటీలోవున్న యల్లిలందరూ ప్రీస్ట్లీ అభ్యర్థిత్వాన్ని బలపరచాలని నిర్ణయించారు.

సుభాష్ బోస్ మంత్రి మండలిలో మార్పు

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 4 సుభాష్ చంద్రబోసు అధ్యక్షుడింద జపానువారు ఏర్పాటుచేసిన 'స్వతంత్ర భారతప్రభుత్వ వర్గంలో' మార్పులు జరిగినట్లు జపాన్ డోమే ఏజన్సీవార్త తెలియజేస్తున్నది.

సింగపూర్‌నుంచి టోకియో రేడియో ప్రకటన ఒకటి "అంగబలాన్ని ప్రచార సరుసాయాన్ని జపాను ప్రభుత్వం ఈ భారత, స్వతంత్ర పరిపాలక వర్గానికి సప్లయిచేస్తుంది" అని తెలియజేస్తున్నది.

బ్రిటిష్ ఎన్నికలలో భారతసమస్య

"మనం నాజీలకు తీసిపోయినామా?"

వీరాబ్రిటన్ నిశితవిమర్శ

లండన్, జూన్ 4: వీరాబ్రిటన్ సతి, లారెన్స్ హౌస్మన్, జాన్‌మిడ్లిటన్ మూర్రే, ప్రొఫెసర్ హాల్డేన్ రాబెన్, డాక్టర్ అలెక్స్‌వుడ్ ఛరియన్ మొదలైన శాంతివాదులు "శాంతివార్త" అనే తమసంఘ పత్రికలో వైస్రాయి వేవెల్‌కు ఒకఉత్తరం వ్రాశారు. ఈఉత్తరంలోని ముఖ్యాంశాలు: "భారతదేశం విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం అనుసరిస్తూవచ్చిన విధానం విఫలమైంది. ఇందువల్ల కొన్నిసంవత్సరాలుగా మేము ఆందోళన పడవలసివచ్చింది. కాంగ్రెసు నాయకులను విడుదల చేయకపోవడం, గాంధీజీని మీరు కలుసుకొనకపోవడం వీటన్నిటికీ ఇండియా కార్యాలయ మంకుపట్టే కారణమని ఆరోపించవలసి వస్తున్నదిగాని, మీ ఉద్దేశాలకు శంకించవలసిన లేదు. గాంధీజీని మీరు ఇప్పటివరకు కలుసుకోకుండావున్నారు. కాని, మీకు పూర్వం వైస్రాయిగా చేసినవారు గాంధీజీని చూడకుండా వుండలేదు. రాజకీయ నిర్బంధితులను విడుదలచేయడానికి బ్రిటిష్ప్రభుత్వం ఇష్టపడక పోయినట్లయితే, వైస్రాయిగా వుండడానికి మీరు నిరాకరించినట్లుకూడా ఇటీవల భారతదేశంనుంచి వార్తలు వచ్చినవి. ఈ వదంతులను దోసనిగాని కాదని గాని మీరు దెబుతారని మేమనుకోవడం లేదు. ఐతే, ఈ వదంతులు నమ్మదగిన వేమోనానే మాకు తోస్తున్నది. భారత రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికి మీరు శక్తి కొద్దీ తప్పక కృషి చేస్తారనే మావిశ్వాసం. భారత సమస్యను భారతీయులే పరిష్కరించుకోవాలనే వాదనను తెరుచూ వింటున్నాము. ఈ వాదనను బట్టి, కాంగ్రెసు నాయకులతో కూడా సమాలోచన జరిగితేనే గాని సమస్య పరిష్కారం కావన్న మాట." (యు.ప్రె.)

ప్రధాన స్థానం ఇవ్వడానికి కార్మికపక్షంవారి సంకల్పం

లండన్, జూన్ 4: ఈ పార్లమెంటు ఎన్నికలలో బ్రిటిష్ కార్మికపక్షంవారు భారతస్వపరిపాలన సమస్యను ప్రధానాంశంగా పెట్టుకొని ప్రచారం సాగించి పోటీచేయబోతున్నారని రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ టైటన్ తెలియజేస్తున్నాడు.

బ్రిటిషు మిశ్రమ మంత్రివర్గంలో కార్మికమంత్రిగా పనిచేసిన ఎర్నెస్ట్ బెవిన్ కార్మికపక్షంలో అతిపలుకుబడిగల నాయకుడు. ఇటీవల బ్లాక్‌పూల్‌లో జరిగిన కార్మిక మహాసభలో భారతసమస్య ప్రస్తక్తితెచ్చింది ఇతడే. ఎన్నికలప్రచారములో తనమటుకు తాను భారతసమస్యనే ప్రధానాంశంగా పెట్టుకొని ఉపన్యసిస్తానని బెవిన్ ఈరోజు తెలియజేశాడు. విగతకార్మికపక్ష నాయకులందరూ ఇందుకు సమ్మతించారు. వ్రేపోమాపో చేయబోతున్న రేడియో ప్రసంగంలోకూడా భారత సమస్యను తాను ఒక అంశంగా పెట్టుకొనానని బెవిన్ అన్నాడు. కేంబ్రిడ్జియూనివర్సిటీ ప్రసంగంలోకూడా ఈ ప్రస్తక్తి తెస్తానట. ప్రపంచశాంతికీ, భారతస్వపరిపాలనకూ వున్న సంబంధాన్ని గురించి స్పష్టీకరించబోతున్నట్లుకూడా బెవిన్ తెలియజేశాడు. బ్రిటిషు కామన్వెల్తు రాజ్యకూటములో వుండే భారతదేశం స్వపరిపాలనను పొందడం అవసరమని బెవిన్ వాదన.

తమ ఎన్నికల ప్రచారంలో భారత సమస్యకు ప్రాధాన్యం ఇస్తామని కార్మిక సభ్యులు లార్డు లిస్టోవెల్, లార్డు ఫారింగ్‌టన్‌లుకూడా అంటున్నారు

క్రిప్స్‌కు అధినివేశ మంత్రిపదవి

లండన్, జూన్ 4 బర్మారాజ్యాంగంపై చర్చజరిగినప్పుడు సర్ స్టాఫర్డ్ క్రిప్సు ప్రసంగించడాన్నిబట్టి. ఇక్కడి కార్మిక వర్గాలలో కొంత ఊహాగానం జరుగుచున్నది. ఎన్నికలలో కార్మికపక్షం నెగ్గి, కార్మికప్రభుత్వం ఏర్పడినట్లయితే ఇతనికి అధినివేశ శాఖామంత్రిత్వం లభ్యం కావచ్చునన్నదే ఈ ఊహలలోనిముఖ్య విషయం

ఇండియా కార్యాలయాన్ని రద్దుచేసినమీద ట భారతదేశ వ్యవహారాలుకూడా సర్ స్టాఫర్డ్ క్రిప్సు అధ్యక్షుడింకికి వస్తవన్నమాట.

దక్షిణ సిరియాలోని ఫ్రెంచి సేనానికి ఉద్వాసన

అరబ్బీ రాజ్యసమితి సమావేశప్రారంభం

అగ్రరాజ్య పంచకసభ అవసరమని డీగాల్ సూచన

ప్యారిస్, జూన్ 4 జనరల్ డీగాల్ బ్రిటిషు రాయబారి డఫ్‌కూపర్‌ను ఈ రోజు మధ్యాహ్నం కలుసుకొని మాట్లాడారు. ఫ్రాన్సులోని అమెరికన్ సోవియట్లు రాయబారులను కూడా వారు నేడు కలుసుకున్నారు.

లెవాంటు పరిస్థితి విషయమై చర్చించడానికి అయిదు పెద్దరాజ్యాల సమావేశం జరుపబడుటకు ఆదేశాల ప్రభుత్వాలు సమ్మతించునా యని డీగాల్ రాయబారులతో ఆలోచించినట్లు తెలుస్తున్నదని రాయిటరు ప్రత్యేకబలేఖరి హారాల్డు కింగ్ తెలుపుతున్నాడు.

బ్రిటిషు రాయబారి డఫ్‌కూపర్ గారితో డీగాల్ గారు మాట్లాడినపుడు తగాదా పరిష్కారార్థం ఉభయపక్షాలవారు యితర మార్గాలేమీ చేయలేదని తెలుస్తోంది.

ఫ్రెంచి సర్వసేనాని బదిలీ

కైరో, జూన్ 4: దక్షిణ సిరియా యందలి ఫ్రెంచి సర్వసేనాని జనరలు ఆలివాగోడెట్ గారు బదిలీ చేయబడ్డారని రాయిటరు తెలుపుతున్నాడు.

ఆయనగారు యీదినం 'ఉదయమున విమానంలో డామస్కస్ నుంచి వెళ్లిపోయారు వారెక్కడపోవునది నిర్ధారణగా తెలియరాపోయినప్పటికీ మొదట బీరూట్ వెళ్లి అక్కడనుంచి ఫ్రాన్సుకు వెళ్లగల్గునని తెలుస్తున్నది.

ఒకవైపల క్రితమే జనరలుగా నియమింపబడిన రోజెట్ గారు గతవారం సంఘటనపుడు డామస్కస్‌లో ఫ్రెంచిసేనల అధిపతిగా నుండిరి జాలుగురోజులనుండి వారి సేనానాన్ని బ్రిటిష్ టాంకులు పైనికలు కాపలాకాచిరి. ఫ్రెంచి సేనలు డామస్కస్ వెలుపలగా యిసర ప్రాంతాలకు యింకా వెళ్లుసేయున్నవి. ఫ్రెంచి సిపాయీలు కూడా వెళ్లిపోతున్నారు

అరబ్ సమితి సమావేశం

సిరియా లెబనాసులలోని పరిస్థితిగూర్చి ఆలోచించుటకై అరబ్ రాజ్యాల సంఘపక్ష యీ రాత్రి కైరోలో జరపాలనా పాలెసులో ప్రారంభమైంది ఎవిన్ రాజ్యం ప్రతినిధి తప్ప అన్ని అరబ్ రాజ్యాల ప్రతినిధులు సభకు హాజరైనారు. సమావేశ వివరాలు ఆ రాజ్యానికి మాత్రం అప్పుడపుడు తెలుపబడును. ఈజిప్టు ప్రధాని నూక్రాషి పాషాగారు సభను ప్రారంభించారు.

లెవాంటు పరిస్థితులను గూర్చి సిరియా లెబనాన్ ప్రతినిధులు తెలిపిన వివరాలను రహస్య సమావేశంలో విన్నమీదట అరబ్ రాజ్యాల సంఘసభ రేపు మధ్యాహ్నం వరకు వాయిదా వేయబడింది. చర్చ రేపటి రోజున తిరిగి సాగింపబడునని యీ రాత్రి వెలువడిన ఒక అధికారప్రకటన తెలిపెను.

సోషలిజం వస్తే ప్రజలు స్వేచ్ఛలేక ఉక్కిరిబిక్కిరవుతారట

ప్రధాని చర్చిల్ ఎన్నికల ప్రచారం

స్థిరచరాస్తులు నిలవవని హెచ్చరిక

లండన్, జూన్ 4: ప్రత్యర్థులైన లేబర్ పార్టీవారి కార్యప్రణాళిక రాజకీయంగా పోలీసు బందోబస్తులేకుండా నిర్దిష్టంచదని ప్రధాని చర్చిల్ ఉపన్యాసక్రమంలో చెప్పాడు. జులై 5 న జరిగే యెన్నికకు కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడుగా చర్చిల్ యీ రేడియో ఉపన్యాసంలో పార్టీప్రచారం మొదలుపెట్టాడు. స్వాతంత్ర్యమంటే బ్రిటిషువారికి కలుగుచూపచ్చిన భావాలన్నిటికీ సోషలిస్టు పార్టీ అంటే జుగుప్సాకర మన్నాడు. దొరతనాన్ని దీనంగా ఆరాధిస్తూ ఉండడము, వ్యక్తి జీవితాన్ని ప్రత్యేకంగా సర్వసమగ్రంగా ఆదరించి పరిపాలించే సాకల్య వ్యవస్థ- అనే యీ రెండు కవలికలున్నూ సోషలిజంతో అంటిపెట్టుగా ఉన్నవి. అందులో యీమధ్యమాత్రమూ సందేహంలేదు. సోషలిజంవల్ల మెప్పుకలిగేది బ్రిటిషువారి చొరవబాటు పనులకు మాత్రమేకాదు. సోషలిజం వచ్చేస్తే ఆలనా పాలనా లేక, నిరంకుశంగా, ఆభాసుగా, క్రూరంగా జనసామాన్యపు మూతులూ ముక్కులూ బిగించేస్తారు. స్త్రీపురుష సామాన్యానికి స్వేచ్ఛగా ఊపిరాడదు. రాజకీయంగా పోలీసుఘాటు ఆధారలేకుండా సోషలిసు విధానం ఏకన్నీ ఏర్పాటుకాదు. దేశంలోని పరిశ్రమలను, ప్రజాజీవితాన్ని సంపూర్ణంగా నిబంధించివేసే ఏ సోషలిస్టు ప్రభుత్వం వచ్చినప్పటికీ ప్రజలఅసంతుష్టిని, రొష్టును స్వేచ్ఛగా ఘాటుగా వెల్లడికానివ్వదు, అరికట్టేస్తుంది. గెస్టపోవంటి గూఢచారి ఏర్పాట్లు అవసరమవునని చర్చిల్ హెచ్చరించాడు.

వైదేశిక వ్యవహారాలను చూచాయగా మాత్రం తడిమినాడు. జపాన్ పీడకు లను ఓడగొట్టవలసిన కార్యభారం ఉన్నదన్నాడు.

ఉపన్యాసధోరణి చూస్తే యెన్నికల సంరంభం పరుషంగాను నిష్ఠురంగాను జరుగుతుందనిపిస్తున్నది. కొంచెమోగొప్పో మూటకట్టి వెనకేసుకున్న బ్రిటిషువారందరూ సోషలిస్టు దొరతనంవల్ల తమ ముల్లె తమ యెదులనే హరించిపోవటం కళ్లార చూసుకోవలసివస్తుంది. పాపు ప్రతిష్ఠను నిలబెట్టవలసే జాతీయప్రభుత్వ ఆశయమని చర్చిల్ చెప్పాడు.

ఈ ఉపన్యాసం చర్చిల్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పరేషన్ (రేడియో) లో చేశాడు.

లిబరల్ పార్టీవారు జపాన్ను ఓడించే వరకు యెందుకు కలిసి ఉండలేక పోయారని ప్రశ్నించాడు. లిబరల్ మహాసభావుల ఆశయాలన్నీ తాము హర్షించేవేనన్నాడు. కాని లిబరల్ పక్షంవారికి ఏవిధంగానైనా సరే కామన్స్ సభలో యెక్కువ సభ్యత్వస్థానాలు సంపాదించవలెననే లోభం కలిగినదన్నాడు.

జపాన్‌తో యుద్ధం పూర్తయేవరకు ప్రభుత్వం విచ్ఛిన్నం కాకుండా ఉంటుందనుకున్నాను; లేబర్ మంత్రులు నిర్వహిస్తారనుకున్నాను. కాని సోషలిస్టుపార్టీ యీమధ్య కొంతకాలంనుంచీ రాజకీయంగా కయ్యానికి కాలుదువ్వ నుద్యుక్తమవుతూ ఉన్నది. బాహుళ్యంగా ప్రజలు అలా భావించేప్పటికి నిరాకరించటం వాళ్లకు అంత ఆరోగ్యంకాదు. (4 పేజీలో)

"భారత రాజకీయ ప్రతిష్టంభనను పరిష్కరించడం అత్యవసరం"

లార్డ్ లిస్టోవెల్ కరపత్రం: క్రిప్స్ ఉపోద్ఘాతం

లండన్, జూన్ 4: భారతదేశానికి కార్మికపక్షం వర్తింపజేసే సభకాన్ని వివరిస్తూ లార్డ్ లిస్టోవెల్ (ఇండియా మాజీ సహాయమంత్రి, ఒక కరపత్రాన్ని తయారు చేస్తున్నాడు. దీనికి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ ఉపోద్ఘాతం వ్రాస్తున్నాడు.

కార్మికపక్షంవారు పార్లమెంటుఎన్నికలలో జరిపే ప్రచార కార్యక్రమంలో ఈ పత్రికాన్ని పోటర్లకు తెలియజేస్తారు.

ఈ కరపత్రంలో 4000 మాటలు వుంటవనీ, దీనికి ఇంకా శీర్షిక తయారు కాలేదనీ లార్డు లిస్టోవెల్ రాయిటర్ విలేఖరి ఫ్రేజర్ టైటన్‌కు తెలియజేశాడు. ఎన్నికలలోనూ ఈ కరపత్రం తయారవుతుందట.

"భారతదేశం విషయంలో సవ్యమైన విధానాన్ని అవలంబించడం అవసరమని ప్రజలు గమనించాలి. కార్మిక పక్షం అవలంబించే విధానాన్ని ఇందులో వివరిస్తాను. కొత్త పార్లమెంటులో అధిక సంఖ్యాకులు దీన్ని బలపరుస్తారు.

భారత ప్రతిష్టంభన యదాతథంగా వుండిపోయినట్లయితే, ఆదేశ పరిస్థితి విపరీతంగా విషమిస్తుంది. కొత్త పార్లమెంటు భారత సమస్యను పరిష్కరించడం అతిప్రధానం."

"పామీదత్తును బలపరుస్తాము"

లండను, జూన్ 4: లండను, కోసంబ్రీ, బర్మింగ్‌హాం మొదలైన నగరాలకు చెందిన వివిధ భారత రాజకీయ సంస్థల తరఫున దాదాపు 100 మంది భారతీయులు సమావేశమై, తమ సంస్థ లన్నీ పామిదత్తు అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. భారత జాతీయ కాంగ్రెసు సంస్థ అనుమతి లేకుండానే బ్రిటనులో కొందరు కాంగ్రెసు వాదుల మని చెప్పకుంటున్నందుకు ఈ సభ్యులు విమర్శించారు.

గాంధిజీ నొచ్చుకున్నాడు

పంచగని, జూన్ 3: బర్మాబిల్లుపై కామన్సుసభలో జరిగిన చర్చవివరాలను కార్యదర్శి చదవగాదిని మహాత్ముని మనస్సు చాలా బాధపడ్డది.

ప్రకటన

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు : మచిలీపట్నము.

మాచే అండర్‌సైన్ చేయబడిన సైబ్యాంకు తాలూకు 6175 షేర్లకు కావలసిన మొత్తముకంటె చాలా యెక్కువ చందాలు వచ్చిన వని ప్రకటించుటకు మా కధికార మియ్యబడినది.

మదరాసు, 6-6-1945 } సోమయాజులు అండ్ కో., స్టాక్ అండ్ షేర్ బ్రోకర్స్, మెంబర్సు, మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి అసోసియేషన్, లిమిటెడ్.

గంటల పంచాంగం

పార్థివ సం॥ వైశాఖ బు॥ ఏకాదశి
1945 సం॥ జూన్ 6 బుధవారం
బు॥ ఏకా రా 8-5 రేప 12-9 వర్జ్యం లేదు
బు॥ ద్వాదశి జూన్ 7 గురువారం
సు॥ శ్రా సా 5-27 అశ్వి ప 11-10 వర్జ్యం ఉ 7-27 మొ 8-56 కు పునః ప రా 8-4 మొ 9-43 కు

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ వైశాఖ బు॥ ఏకాదశి బుధవారము

అవతారంమార్పు

జాతీయ సమరాంగణమును రద్దు చేయవలసిందిగా భారత శాసనసభ తీర్మానించింది. ఆ సందర్భములో ప్రచారక సంస్థా సభ్యులు సర్ సుల్తాన్ అహమ్మద్ గారు తీర్మానాన్ని అంగీకరిస్తూ ఈ సంస్థ అస్థికలమీదనే మరో సంస్థను ఏర్పాటుచేయ తమ ప్రభుత్వము సంకల్పించుకొనినట్లు ప్రకటించినారు. బొంబయి, బీహార్ మొదలైనరాష్ట్రములలో ఈ జాతీయ సమరాంగణము రద్దు అయినది. ఆ స్థానములో వేరొక సంస్థ ఏర్పడిన వివరములు ఇంకా బహిరంగం కాలేదు. కేంద్ర ప్రభుత్వంవారు దాదాపు సగం ఖర్చును భరిస్తూ ఉండగా రాష్ట్ర ప్రభుత్వములు తమ ఘనకార్యముల ప్రచారం చేయుటకు బాగా ఉపయోగపడే ఈ సంస్థలను ఎందుకు రద్దుచేస్తవి?

'ఊరందరిదీ ఒకదారి ఉలిపికట్టెది మాత్రం మరోదారి' అన్నట్టుగా ఇతర రాష్ట్రములు అన్నీ కేంద్రశాసనసభ నిర్ణయమును అనుసరించి ఈ జాతీయ సమరాంగణమును రద్దుచేస్తే మద్రాసు ప్రభుత్వం మాత్రం ఈ సంస్థను రద్దుచేయమని స్పష్టంచేసి 1945-46 బడ్జెటులో ఈ సంస్థ పోషణకు 23 లక్షల రూపాయిలకు పైగా ప్రత్యేకించినారు. అడ్డగోలుగా అగ్వర్యాన నడుస్తూఉన్న ఇతర రాష్ట్రప్రభుత్వాలైనా ఇంతటి వివేక విహీనమైన విధానాన్ని అనుసరింప సాహసించలేదు.

ఏటా మద్రాసు ప్రభుత్వానికి లభించుతూ వున్న మిగులును ఈ విధంగా దుర్వినియోగం చేసి, యుద్ధానంతర కార్యక్రమాలపేరిట కొత్తపన్నుల విధించుట మద్రాసు ప్రభుత్వానికే తగిపోయింది. 18 లక్షల రూపాయిలకులోబడి వరుమానం ఇవ్వగల వ్యవసాయబావాయపు పన్నును విధించి యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమాలకు ఈడబ్బు అనవసరమైనది అని బలహీనమైన వాదనతో సమర్థించుకొనకూడకపోతే 1945-46 బడ్జెటు అంచనాలను తగ్గించి చేసేలప్పుడే ఈ సమరాంగణమును రద్దుచేయ నిర్ణయించుకుని, అందుకు అయ్యే ఖర్చు 23 లక్షల రూపాయిలను యుద్ధానంతర పునర్నిర్మాణ కార్యక్రమ విధికి జమ వేయలేక పోయిందా?

ఈ జాతీయ సమరాంగణం పేరిట డబ్బు ఎలా దుబారా అయిపోతూవున్నదో భారత శాసనసభలో జరిగిన చర్చలో పలువురు ప్రజాప్రతినిధులు ప్రకటించివున్నారు. ప్రభుత్వంవారు ఈ సంస్థను స్థాపించేటప్పుడు ప్రధాన విషయాన్ని మరచినారు. ప్రజల సమరోన్ముఖుల చేయాలన్నా, యుద్ధ కృషికి బాగా తోడ్పడేలాగా చేయాలన్నా, ఎంతటి ప్రచారం అయినా ప్రయోజనంలేదు. యుద్ధ స్వరూపాన్ని మార్చడానికి, ప్రజలు యుద్ధ కృషిలో ఉత్సాహంగా పాల్గొనేలా చేయడానికి క్రిప్స్ ప్రతిపాదనలప్పుడు కాంగ్రెసు నాయకులు సూచించిన మార్గం ఒక్కటే ప్రయోజనకారి. అందుకు ప్రభుత్వం సిద్ధంగాలేదు. కనుకనే ఇలాంటి నిరర్థక విధానమును అనుసరించవలసి వచ్చింది. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అన్నట్టు ఈ జాతీయ సమరాంగణంలో జాతీయతాలేదు, సమరమూ లేదు. అన్నీ మృగ్యమే.

ఈసంస్థను రద్దుచేయ నిర్ణయించుకున్నామని మద్రాసు ప్రభుత్వమువారు మొన్న ఒక ప్రకటన చేసినారు. కాని ఆస్థానంలో గ్రామప్రచారక సంస్థ అంటూ మరో సంస్థను ఏర్పాటుచేస్తారట. పేరు మార్పువల్ల స్వరూపమూ మారదు. తత్వమూ మారదు. చేసే పనీ వేరేవుండదు. ఈ సంస్థలో ఉన్న వారందరు జాతీయోద్యమ ప్రతికూలురే!

రేపు అక్టోబరులో వివిధ శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నవి. ఆ ఎన్నికలలో జాతీయ అభ్యర్థులకు ప్రతికూలముగా ఈ ఉద్యోగులు అందరూ ప్రత్యక్షంగానో, ప్రచ్ఛన్నంగానో ప్రచారం చేయవచ్చు. అట్లాచేయరనే అందుకు హామీ ఏమీ లేదు. ప్రజల డబ్బుతో ఇంటగణమును రద్దుచేస్తే మద్రాసు ప్రభుత్వం మాత్రం ఈ సంస్థను రద్దుచేయమని స్పష్టంచేసి ప్రజాప్రతినిధులకు ప్రతికూలంగా ప్రచారంచేయ పూనుకొను ఈ పిబ్బందిని పోషించు బాధ్యతను ప్రస్తుత ప్రభుత్వం వహించుటలో ఆశ్చర్యం ఏమీలేదు. పెద్దనోటులు ప్రపంచ రాజధానులలో చేస్తూఉన్న పనినే వారి తాబేదారులు భారతపల్లెలలో కొనసాగించుతూ వున్నారు. అదృష్టవశాత్తు భారతప్రజలకు ఎవరు ఎవరో బాగా తెలిసిపోయింది. ఎందరు ఎన్నివిధాల ఏమిచెప్పినా వారు మోసపోరు.

కాంగ్రెస్ ప్రాపకమును తగ్గించవలెననే సంకల్పంతో భారత గ్రామాల్లో ప్రత్యేకశ్రద్ధ వహించి బ్రిటిష్ ప్రభుత్వ సత్కార్యాల ప్రచారంచేసి ప్రజలదృష్టిని రాజకీయాలనుంచి ఆర్థిక సాంఘిక విషయాలమీదకు మార్చవలెననే వేవెల్, రాజప్రతినిధిగా వచ్చిన ముదట్లో, సంకల్పించి ఉండెను. నిరుపయోగం అని గ్రహించే కావచ్చు ఆ ప్రయత్నమును విరమించుకున్నారు. ఆ దారినే ప్రభుత్వ అధికారులు అందరూ అనుసరిస్తే మంచిది. మద్రాసు ప్రభుత్వం స్థాపించేగ్రామప్రచారక సంస్థ ప్రభుత్వం ఆదాయవ్యయమును సరిపెట్టుటకు మాత్రమే ఉపకరించ గలదు. అంతకుమించి ఏమో సాధిద్దామని అధికారులు తలిస్తే ఆత్మవంచనమే అవుతుంది.

మహాత్ముని ఖద్దరు తత్త్వము

రాజకీయ సంరంభానికి నిర్మాణకార్యక్రమము ఎంత ముఖ్యమో నిర్మాణకృషిలో రాట్నము కంతకంటే అధికమైన, మహత్తియిన స్థానమున్నది. రాట్నము- సర్వజనులకు చిన్నం స్వరాజ్యానికి దనకు రాట్నం ఉత్కృష్టసాధనము. రాట్నము- కొంతమందికి తిండి కల్పించినది ఆదరువులేని లక్షలకొలది అబలలకు జీవనోపాధి కల్పించినది, అసేకమంది నిరుద్యోగులకు పని కల్పించింది కాని అట్టల పని ఇంకా మిగిలేవున్నది.

అహింసాత్మకమైన సంఘనిర్మాణమునకు రాట్నము ప్రధానసాధనము. ఇప్పటి సంఘము ధనబల మధిక కట్టబడిన శ్రమజీవులే సంఘమునందు అతి నీచస్థితిలో ఉన్నారు ధన ప్రబలమైన సంఘములో శ్రమజీవులకు కోపతప్పదు. దరిద్రమంతా శ్రమజీవులు అనుభవిస్తారు వారి కష్టనష్టలతో ధనికవర్గము జీవిస్తూ వర్ధిల్లుతున్నది "కాలేగి చెయురు, వత్తి; పలిగేది దీపం" వున్నది, ప్రస్తుత సంఘనిర్మాణము శ్రమజీవుల దరిద్రులలోపుట్టి దరిద్రులై వున్నారు, ధనికులు వారి పాలవాన్ని లూటీచేస్తూనే వున్నారు ఈ అనర్థము తొలగించాలి. శ్రమకుఫలితం శ్రమచేసే వానికి దక్కుటలేదు. ధనికజీవనముకంటే శ్రామిక జీవనమే శ్రేష్ఠమను సిద్ధాంతి రాట్నమువల్లనే రుజువు కాగలదు.

అహింసాత్మకసంఘ నిర్మాణమునకు యింకా మార్గము లున్నప్పటికీ రాట్నమంతి స్వాభావికమైనటువంటివి, ప్రధానములో వున్నటువంటివి సాధనము ఇంకొకటిలేదు. అహింసాత్మకసంఘము సుస్థిరముగ ఉంటుంది, ఉండగల్గుటంగ ఎటువంటి ఆపత్తులైనా భరించగల శక్తి ఈ సంస్థకు ఉన్నది. నేడ్య ప్రధానమైన భారతములోనిని ఏడులక్షల గ్రామములు సజీవములై, జాగృతి పొందిన యెడల స్వరాజ్య సంపాదన సులభమగును అంతేగాక దానితోబాటు ఇప్పటి నాశకారి జీవన సరళిలో కొప్పమార్పు రాగలదు

ఇంత శక్తివంతమైన అస్త్రమును ఇంతవరకు తగిన రీతిని ఉపయోగించుకోలేకపోతిమంటే మన మనస్సు బలహీనమైనదని చెప్పాలి ప్రస్తుతము ప్రపంచములో జరుగుచున్న అనాగరిక రభసవల్ల మహాత్మునికి మనశ్శాంతి కలుగలేదు నివ్వగ్గమ్మనిగ తాటెలు నడవలెఒరుగు రాట్నప్రచారము ఆయనకు సంతోషకరము కాజాలదు దరఖాస్తుసంఘము ద్వారా జరుగుచున్న క్రయ విక్రయములపనే మహాత్ముని దృష్టిలో ఉన్నదే కాదు

ఇంతవరకు దరఖాస్తుసంఘము ప్రతిమాసము లక్షల విలువగల ఖద్దరు ఉత్పత్తి చేసింది పేలకొలది రూపాయలను కూలీ సొమ్ముగా పేదకార్మికులకు ఇచ్చింది. అంటే మారుమూలములలో తయారైన ఖద్దరును పట్టణములకు తీసుకొనివచ్చి అమ్ముటకు ఏర్పాటు చేసింది. నగరవాసులు ఖద్దరు కొనుక్కొని సంతోషము పొందుతున్నారు కాని ఇది ఖద్దరు వ్యాపారము! మహాత్ముడు కోరేది ఈవ్యాపారముగాదు ఈ వ్యాపారము వలన రాట్నపరమార్థము దేశములో నల్లడియగుటలేదు, నెరవేరుటలేదు రాట్నతత్త్వము ప్రజల మనస్సుకు యెక్కుటలేదు.

దరఖాస్తుసంఘము ఖద్దరు వృత్తిచేసేవారి బజారులలో ఖద్దరుకు చేర ప్రతిష్ఠకల్పించింది. వడుకువారికి శ్రమకు తగిన ప్రతిఫలం యిచ్చి నామహాత్ముని కిది వ్యాపారమే నడిపించక మానదు సంఘ

[జె. బి. శర్మ.]

నిర్మాణము ధనప్రధానముగా కాక శ్రమప్రధానముగచేసిన యెడల ప్రస్తుతము దేశమాశేయిందుకొని యున్న యీసంఘము మారగలదు.

రాట్నతత్త్వం తెలిసిన వారందరికి రాట్నమంటే అంగీకారమేకదా అది అహింసాత్మక సంఘనిర్మాణమే అనిన విషయము మనము అహింసాశక్తిని తెలుసుకోగలిగితే ప్రపంచములో ఇంకొక శ్రేష్ఠమార్గము మరొకటి లేదనే స్పష్టమని మహాత్ముడు చెప్పుచున్నాడు

దరఖాస్తుసంఘ ధర్మకర్తలు 1944 డిసెంబరులో ఖద్దరు కార్యక్రమమును నూతన విధముగా నిర్వహించే విషయము ఆలోచించి ఈ తీర్మానమును అంగీకరించియున్నారు

"దరఖాస్తుసంఘ నూతన కార్యప్రణాళిక పాక్షికము కావలెనంటే ఇలా చేయవలసియున్నది నూలు ఉత్పత్తి ఖద్దరుత్పత్తి విక్రయవృద్ధ్యాలాల తగ్గించవలెను నూలు వడుకుట వ్యాపింపచేయవలెను. దూరప్రాంతములకు ఖద్దరు ఎగుమతి తగ్గించవలెను. ఖద్దరు కొనేవారు వడుకుట అవసరము. ఇందుచేత ఖద్దరు అమ్మకము నూలు మార్పిడికే చేయుట అవసరమని లోనెవు కాని ఈ నియమము అమలుపర్చిన ఖద్దరు ధారులకు ఇబ్బందిగల్గు. అందువలన వారికి కొంత వ్యవధి, సావకాశము ఇచ్చుట అవసరము కనుక 1945 జులై 1 మొదలు అమలుచేయాలి ఖద్దరు కొనేవారు రూపాయలో అర్థణా విలువ మంచిరూలున్ను, మిగిలినది గోళ్ళుగా ఇవ్వాలి అట్టివారికి మాత్రమే ఖద్దరు విక్రయించవలెనని తీర్మానించియున్నారు. అట్టి నూలు వారి బంధు మిత్రులు వడికినదైనను, ఇరుగు పొరుగువారలు వడికిపెట్టినదైనను దెగ్లు నూలు ఈ నూలు ప్రమాణము క్రమశః పెంచబడును.

ఖద్దరు కొనేవారు ఇంతవరకు సంఘము మీద ఆధారపడియున్నారు. ఇకముందు స్వంత ఉపయోగము నిమిత్తం ఖద్దరు కావలెనంటే స్వయంగా గాని ఇరుగు పొరుగువగాని ఖద్దరు ఉత్పత్తి చేయించుకొనవలెను. ఖద్దరు కొనుక్కొనే నిమిత్తం స్వయంగా నైనా వడకవలెను. వడుకువారందరు ఖద్దరు ధరించవలెను, అని మహాత్ముని కోరిక.

అఖిలభారత చరఖాసంఘం కోశాధ్యక్షుడైనవుడ నూలును మాత్రమే. తద్వారా కాలక్రమేణ కొనేవారు స్వంతముగా కావలసిన ఖద్దరు అంతా నూలు మార్పిడి తీసుకోగల పరిస్థితి రావలెనని వారి ఉద్దేశ్యము చరఖా సంఘము ఈ నియమము జులై నెలనుండి ప్రారంభించుటకు నిశ్చయించిరది గాంధీగారు ఈ విషయమై అత్యంతము పట్టుదలతో ఉన్నారు

వర్ధా ఖాదీభాండారంవారు ఈ నూతన విధానమును 1945 స్వాతంత్ర్య తిథి జనవరి 26 నుంచి అమలు జరిపియున్నారు బొంబాయి భాండారంవారు ఫిబ్రవరి 2 నుండి అమలు పర్చారు ఆంధ్ర రాష్ట్రవారును, తమిళ శాఖవారును జులై 1 నుండి రాష్ట్రమంతా నూతన విధానమును అమలు పర్చెదరు. వారి ప్రణాళికను ఖద్దరు, నూనుము, ఖద్దరు ధారులు జయప్రదమొనర్చ గలరని విశ్వసించుచున్నాను

అమెరి సభలో అల్లరి

పామ్‌దత్తుకు అనుకూల పరిస్థితి

స్పార్‌బ్రూన్, జూన్ 1 యెయ్ ఎల్ అమెరి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ప్రారంభమైంది ఇతర నియోజకవర్గాల్లో ఎలాఉన్నా కనీసం ఈ నియోజకవర్గానికి సంబంధించినంతవరకైనా భారత సమస్య ప్రధానవిషయంగా వుంటుంది

కమ్యూనిస్టుపార్టి తరపున పోటీచేస్తున్న హామిలన్ భారతీయుడు. అమెరికన్సర్వేటివ్ పక్షపు అభ్యర్థి వీరుగాక ఎనిమిదుగురు అభ్యర్థులు పోటీచేస్తూ ఉన్నారు అయినా పోటీ ప్రధానంగా కమ్యూనిస్టు-కన్సర్వేటివ్ పక్షముల అభ్యర్థులకు సంబంధించే వుంటుంది.

ఈ నియోజకవర్గంలో హామిలన్ దాదాపు 12 మాసాలుగా ప్రచారం చేస్తూవున్నాడు. దర్ తరపున పనిచేస్తున్న మిస్ కెస్సీ ఈడెన్, పోటీ ఒక్కటే కాక పామ్‌దత్‌కూ మాత్రమే అయిదస్తు చెప్పకుండా గెలుస్తాడని చెప్పింది

కమ్యూనిస్టుపార్టి పక్షాన ప్రధాన కార్యదర్శి గ్లాడ్ విలేకరితో ఇలాఅన్నాడు "ఇండియా విషయం మీద అటో ఇటో తేల్చుకోవలసి వస్తుంది. ఈ నియోజకవర్గంలో సంవత్సరంనుంచీ చాలా ప్రచారం చేస్తూవచ్చాం. అఖిల భారత స్టూడెంట్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి డాంగే ఆగమన సందర్భంలో ఏర్పాటుచేసిన సభలవల్ల ఫలితప్రచారం జరిగింది.

కమ్యూనిస్టుల ప్రచారం ఫలితంగా సానుకూలంగా కన్సర్వేటివ్ పార్టీవారు కార్యాలయం తలుపులైనా తెరవలేదు. కన్సర్వేటివ్ పార్టీ ఏజెంట్ జె. ఎడ్వర్డ్సు ఈ నియోజకవర్గంలో ఇండియా లీగ్‌వారు విషప్రచారం చేసినారని గ్లాడ్ విలేకరితో మొత్తుకున్నాడు.

"ఇండియా లీగ్‌వారు అమెరి నియోజకవర్గం మీదనే తమ దృష్టినంతా కేంద్రీకరించినారు. విపరీతమైన రాడీచేష్టలు జరుగుతున్నాయి. అమెరి సభలో అల్లరిచేసినారు. క్రిందటి దఫా ఈయన మాట్లాడబోతే నోరెత్తనివ్వలేదు. పోలీసువారు వచ్చి సర్దుబాటు చేయవలసి వచ్చింది." అని కూడ ఈయన చెప్పుకున్నాడు. ఎన్నికల్లో అమెరి నెగ్గుతాడని ఈయనకు నమ్మకం. 1929 లో కన్సర్వేటివులు 6 స్థానాలను కోల్పోయినా అమెరి మాత్రం సభ్యత్వాన్ని నిలబెట్టుకున్నాడు.

ఇండియా ఈజిప్టులకు బ్రిటన్ ఋణం

లండన్, జూను 4 కామన్సుసభలో ఈనాడు లేబరుపార్టీ మంత్రి ఎర్నెస్ట్ బెవిన్ ఈవిధముగా చెప్పినాడు "బంగారపు విలువకు సంబంధించిన ప్రమాణము ఏ పరిస్థితులలోనూ ప్రత్యక్షముగా కాకపోతేముగా కానీ మార్పు చేయరాదని నేనూ నాపార్టీవారున్ను అభిప్రాయపడుతున్నాము. స్వదేశపురవలో లేదా ఎక్కువగా జరిగే ప్రమాణానికి భంగము రాకుండా చేయకలిగేట్లయితే ఆ అంతర్జాతీయ ధరలమట్టానికి ఎవరు హాటుపడినా వారితో చేరడానికి ఏ విధమైన అభ్యంతరమున్నూ మాకులేదు.

మాడిఫయిడ్ ఫైనాన్సుబిల్లు ఎంతవరకు ఓటుకు వచ్చినప్పుడు ఈబంగారము విషయము వచ్చింది అప్పుడు ఆర్థిక మంత్రి సర్ జాన్ ఆంథర్సన్ కార్నీకిషన్ ప్రభువుగానీ ఈవిషయము లోతు పృష్ఠసరుచిలేక పోయినారు.

ఈ ఋణాన్ని సరించి చర్చించే సమయములో ఒండియా ఈట్సుయింకా ఇతర దేశాలకు యివ్వవలసిన ఋణము మొత్తము 300,000,000 అని చెప్పినాడు. పన్నులన్నీనున్నా యంకా ఋణము చేయవలసి వస్తున్నా ఈ ఋణము తీరుమానము కావలెను."

నేమవలిస్టు సభ్యుడు క్రేవన్ ఎల్లిస్ 3,000,000,000 పౌనులు ఋణానికిన్నీ బర్‌బర్టు విలియమ్సు తోపాటు కించపడలేదు. అరుణాన్ని సులభ వాయిదాల ఋణముకింద మార్చివేసి ఋణము లేకుండా చేయవచ్చునని చెప్పినారు.

ఒట్టావా సమావేశము అనుసరించి ఇంకా యుకున్నూ యింకా ఇతర దేశాలకున్నూ గుణపడవలసి వచ్చింది అట్లా కాకపోయినట్లయితే అమెరికా సంయుక్త రాష్ట్రాలలో అపారముగా అప్పచేసి ఉండవలసి వచ్చేది. అట్లా జరిగి ఉన్నట్లయితే ఒక్క బ్రిటనుకు కాకుండా మొత్తము ప్రపంచ వ్యాపారానికి మొప్పమవచ్చేది అందువల్ల ఏమయినప్పటికిన్నీ స్టర్లింగ్ స్టాండర్డ్ మీదను నిలబడవలెను.

ఆర్థికకార్యదర్శి సమాధానము తుదిమాట విదేశరుణాల విషయములో విలియమ్సు తప్ప అభిప్రాయపడినారు ఇది అదనపు అప్పు అనుకొంటున్నారు. కాని జాతీయ ఋణములో ఈ మొత్తము చేరియుంది.

ఈ ఋణము విషయము యిప్పుడు ఈ ఎన్నికలు అయిపోయే పర్యంతమునూ చర్చించవద్దు. ఇది అనేక అపోహలకు కారణము అవుతుంది."

మిత్రసేనాపతుల సమావేశము

నేడుబర్లినులో జరుగును

లండన్, జూన్ 4 మిత్రసేనాపతులు జనరల్ ఐసెన్‌హోవరు, మార్షల్ జుకోవ్, ఫీల్డుమార్షల్ మాంట్‌గోమరీ, జనరల్ డి లాటర్ గారల ప్రథమ సమావేశము రేపు బర్లినులోనో, బర్లిన్ దగ్గరగానో జరుగునని తెలియుచున్నది అని రాయిటర్ మిలిటరీ విలేకరి బాన్‌లండ్ కెలుపుచున్నాడు

ఇది ప్రథమమార్గాన్వేషణ సమావేశమే యగు విషయమునకు ప్రాముఖ్య మెక్కువ కలుగుచున్నది. జర్మనీ కంట్రోలుకై యేర్పరుపబడిన కేంద్రసంఘము యే తాత్పర్యంతో పనిచేయవలెను విషయమై ఒంబడికకు వచ్చుటయే ఈ సమావేశ ప్రధాన లక్ష్యము.

ఈ సభా కార్యక్రమము ప్రస్తుతము అనిశ్చితముగా వున్నది, ఈ కార్యక్రమోద్దేశ్యములు పరిమితములు. అయినప్పటికీ యింతకంటె యెక్కువ ప్రాముఖ్యము వహింపవచ్చును కాన్‌ఫ్రెన్సిస్కోలో సోవియటు పట్టుదున్న మొంకిపట్టుకు అనుగుణముగా సోవియటు ప్రతినిధి చూపు విషయములు స్పష్టీకరింపవలసినవి కోరవచ్చును.

జర్మనీ విభజనకు యిచ్చవరలో అంగీకరింపబడిన హద్దులను త్వరలో మార్చవలెనని మార్షల్ ఝుకోవ్ కోరునని తెలియుచున్నది. ఇందువల్ల అమెరికనులు మధ్య జర్మనీయందు విశాలమైన రంగములో 80 నుండి 120 మైళ్లు వెనుకకు రద్దవవచ్చును లీప్జిగ్, చెంనిట్జు, హాల్, వీమర్, మాగ్డబర్గులనుండి వారు వెళ్లిపోవలసి వచ్చును

ప్రస్తుత సమయమున సరిహద్దులను మార్చుటవల్ల ఒకసమస్య ఉత్పన్నమగును. అది యేదనగా, అమెరికను సైన్యములు వెనుకకు వెళ్లినయెడల భయభ్రాంతులగు జర్మన్ పౌరులు గూడ వారితో వెళ్లి బ్రయత్నింపవచ్చును ఇట్లు వెళ్లకుండ చేయు టెట్లు అనునది సమస్య ఈ ప్రశ్నమగును.

ఇట్టికోర్కెకు జనరల్ అయిసెన్‌హోవరు ప్రత్యుత్తరమెట్టిరిగా వుండునో తెలియకున్నవీలులేకున్నది

ఆస్ట్రియాలో పరిస్థితులు తల్లక్రిందులుగా వున్నవి. గ్రామీణ ప్రక్కల నుండియు, వియన్నా యందలి కొన్ని ప్రాంతములనుండియు సోవియటు వారు ఉపసంహరించు కొనవలెనని బ్రిటిషువారును అమెరికనులును కోరుచున్నట్లు తెలియుచున్నది.

సోవియటు ప్రాంతములలో కంటె బ్రిటిష్, అమెరికను ప్రాంతములలో జర్మనులు అత్యధికముగా వుండుటవల్ల ఈ సమస్య అత్యంత ప్రాముఖ్యము లోనికి వచ్చుచున్నది.

నిమ్నమైన అంచనాలను బట్టి రష్యన్ ప్రాంతములో ఒకకోటి 50 లక్షల జర్మనులు మాత్రముండ, బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి కంట్రోలులో 5 కోట్ల 50 లక్షల జర్మనులు వున్నారని తెలియుచున్నది ఇదివరలో జర్మనీకి ఆహారపదార్థములను సరఫరాచేయుచుండిన ప్రాంతములన్నియు రష్యనుల కంట్రోలుక్రింద నున్నవి అమెరికా, బ్రిటిష్‌వారి కంట్రోలులో లేవు ఈకారణమువల్ల ఈ వ్యత్యాసము విషమస్థితి మరింత కారణభూత మగుచున్నది ఈ సంవత్సరం పంట తగ్గినది. మామూలు పంటలో 1/3 మాత్రమే పండెనని అంచనా వెయబడినది ఈ కారణముచేత, రాబోవు శీతకాలములో విషమస్థితి యేర్పడకుండ చేయుటకు యెడల మధ్య విరోధం అంతటికి కేంద్రీకృతమగు ఒక స్థానము తారసపడియుండును కంట్రోలు సంఘమునకు అధ్యక్షులుగావున్న సేనా నాయకులు యిందు విషయమై త్వరలో ఒకంబడికకు రానియెడల యిది రాబోవు మూడు గొప్ప రాజ్యముల నాయకుల సమావేశములో అత్యంత ప్రాముఖ్యము వహించు విషయములలో ఒకటిగా వుండును.

మహాబలేశ్వర్‌లో మహాత్ముని ఆఖరు రోజు

పంచగనికి బయలుదేరడానికి ముందు రోజున మహాబలేశ్వర్‌లో మహాత్ముడు తన బృందంతో ఖుషీగా కాలక్షేపం చేసినారు.

సంపాదక లేఖలు

ఉ. విశాఖలో నీటికరువు

ఆంధ్ర, రాష్ట్ర విశాఖలో ముఖ్యంగా తెక్కలి, సోంపేట తాలూకాలలో ప్రజలు తిండికరువుకోసం, అంటువ్యాధులకోసం మాడిపోతున్నారు నీటికి తోడుగ నీటికరువు ఏర్పడవలసి వచ్చినది స్నానముచేయుటకుగాని, త్రాగుటకుగాని నీరుదొరకకుట బహు ఇబ్బందిగా మన్నది. ఆగ్రామములలో (తెక్కలితాలూకా) గ్రామంలో 500 మంది ప్రజలున్నారు రెండునూతులుమాత్రమున్నవి అందులో ఒకటి పూడిపోయింది. రెండవదానిలో ఎప్పుడు జూచినను ఒక గాలుకంటె నీరు ఎక్కువయుండదు ఇట్టి నూతులవద్ద ప్రజలు రేపనింగ్ డిపోలవద్ద సమీపూకిట్లు ఉదయం 6 గంటలనుండి సాయంత్రం 8 గంటలవరకు చీమలబారుల్లాగా నుమిగూడి యుంటారు ప్రతిదినం ఈ సంపులలో అసేక అంతికలహాలు నెలకొనుటకద్గు. ఇలాగేసముద్రపు టొడ్డున మత్స్యవాడచుట్టు ప్రక్కల చిన్నవూరు, పెద్దవూరు మొదలైన ప్రాంతాలలో చిన్నసంటలు త్రవ్వి ఆనీరు త్రాగుటకుకూడా ఉపయోగిస్తారు. ఆ నీటిపై అసేక చిన్న పురుగులుంటాయి. ఆ నీటివల్ల 'జబ్బులొస్తాయని చెపితే అదే మాటదిక్కు. అంతకంటే వేరే భావులుగాని చెరువులుగాని మాకు లేవంటారు ఇట్లే తెక్కలి- సాపాడ రోడ్డు ప్రక్కగ్రామాలలోను, రుషికుద్ద (సోంపేట తాలూకా) ప్రాంతాలలోను నీరుదొరకక నానా అవస్థపడుచున్నారు ఈ నీటికరువువల్ల ప్రజలు కొరోజుల కొకమారు స్నానాలుచేస్తున్నారు. ఇందువల్ల అసేక చర్మవ్యాధులు సంక్రమిస్తున్నవి. ఈవిధంగా ప్రభుత్వం ఉపేక్షచేసి కొంతకాలం జరుగనిచ్చిన చర్మవ్యాధులు మరింత తీవ్రయాపందాల్చి రోజంతా కష్టపడి పనిచేసే పొట్టబోసుసంటున్న ఈ ఉప్పుకూలీలు ఈ రైతులు శక్తివిహీనులౌతారు కాబట్టి ఇంటనే ఈ ప్రాంతాలను పరిశీలించి ఈ ప్రజలకు సక్రమమైన నీటివసతులేర్పరచి వీరి ఆరోగ్యం కాపాడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నాము.

అమరనేని వెంకటరామయ్య,
(సిపుల్సు రిలీఫ్ కమిటీ వలంటీరు)

* * *

చేనేతబట్టల ఎగుమతులు

ఆంధ్ర, ఈ మధ్యను చేనేత బట్టలు మన రాష్ట్రమునుండి యితరరాష్ట్రములకు ఎగుమతిచేయరాదని నిషేధించిరి. ఇతర రాష్ట్రములకు ఎగుమతి అలవాటుపడిన చేనేత వ్యాపారస్థులు ఈ నిషేధమును తొలగించమని ఆందోళన చేస్తున్నారు.

మన దేశంలో బట్టల ఉత్పత్తి సందర్భంలో "తరుగు రాష్ట్రములు "మిగులు" రాష్ట్రములు అని విభజించి "తరుగు" నుండి "మిగులు" రాష్ట్రములకు సాధారణంగా ఎగుమతులు చేయరాదని ఒక జోనల్ పద్ధతి అమలుపర్చినారు.

యుద్ధంవల్ల ఒత్తిడి ఎక్కువై యీ బట్టలు గూడ్సు బ్రేయిక్ లోనే గాని ప్యాసింజరు, మెయిల్ రైళ్లల్లో ఎగుమతులు చేయబడవన్నారు తర్వాత పోస్టుపార్సెల్సులో గూడా నిషేధించినారు ఒత్తిడి యింకా ఎక్కువై ప్రతి రైలుస్టేషన్ లోను వారారి రంకురోజులలో మూడు రోజులలో ఇన్ని మణుకుల కన్న హెచ్చు తీసుకోమన్నారు. దీనినిబట్టి యింతవరకు రాష్ట్రాల్లో చేసేబట్టల పంపకం జోనల్ పద్ధతికి లోబడి గూడా రైల్వేసౌకర్యాల ననుసరించి మాత్రమే జరిగింది.

ఇపుడు రైల్వే సౌకర్యంతో సమిత్తం లేకుండా మన రాష్ట్రంకంటి నన్న చేనేత బట్ట సెం 40 రుక్కు మించి బయటకు పోగూడదన్నారు. దానికి కారణం సన్న మిల్లుబట్ట మన రాష్ట్రానికి చాలా స్వల్పంగా వచ్చిందన్నారు

ఏ "తరుగు" రాష్ట్రానికి ఎంతకరువు యివ్వవలెనో లెక్కలేకుండా సర్టిఫికెట్లు యిచ్చి మన రాష్ట్రంలో కరువు ఏర్పడ్డదంగాని, యీ సన్నబట్ట మనరాష్ట్రంలో తయారుచేస్కుంటున్నామన్న కారణంవల్ల అంతా మనమే వుపయోగించుకోవడంగాని రెండూ మంచి పద్ధతులు గావు.

కాబట్టి సె 60, 80, 100 రుక్కు చేనేత బట్ట దేశమంతటిమీద ఎన్నిగజాలు వుత్పత్తి అవుతున్నదో అంచనావేసి దానిని ఆయా రాష్ట్రముల జనసంఖ్యనుబట్టి పంచాలి. ఏ సెంబరు నూలుపెట్లు ఏ ఏ రాష్ట్రములకు చేనేత మగ్గాలకు ఎన్నెన్ని ప్రత్యేకింపబడినవో లెక్కలు లీయవచ్చును. ఏ సెంబరు నూలు పౌనుకన్ని గజాలు బట్ట నేయవచ్చునో అంచనావేయవచ్చును

మన రాష్ట్రంలోని జనాభానుబట్ట మనం తయారుచేయు సన్న చేనేతపీ బట్టి మనకు దామాషాను రావలసిన దానికన్న హెచ్చు వున్నయెడల ఆ హెచ్చు ఎంత వున్నదో అంతవరకు ఎగుమతి పెర్మిట్లు యివ్వవచ్చును ఇదే అన్ని రాష్ట్రములకు న్యాయమైన పద్ధతి

ఈ సూత్రాన్ని రాష్ట్రంలోనే గాకుండా కేంద్రంలోనూ అంగీకరింపజేసి అమలులోనికి తీసుకు రావాలి

రాజమండ్రి పుత్సబపత్యనారాయణ

రా జా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము హెచ్చింపచేయును.

రా జా స్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టుగంటి మెత్తని కురులను హెచ్చును.



ప్రసిద్ధిచెందిన చిమ్నీడైమండ్ ఆయిల్ ఎక్స్పెల్లరులు

భారతదేశమున తరతరాల నుంచి వేలకొలది పనిచేయుచున్నవి.

సోల్ ఏజంట్లు:

కే. యల్. నరసింహారావు అండ్ సన్సు,

ఇంజనీర్లు, బెజవాడ.

లైసెన్సుగల వైద్యులు మానవ సేవ కొరకు

ఈ ఘోర ప్రపంచ సరిగ్రామము ఇప్పుడు అంతిమదశను సమీపించుచున్నది. జపానుపై విజయము సాధించుటలో విడిగా అనేకమందికి గాయములు, తగులును వైద్య వృత్తిలో యున్నవారు చెయ్యగల సహాయము, చూపగల సానుభూతి, ఈ గాయపడువారికి అవసరము. సైనిక శాఖలలోని అనేక వందలమంది వైద్యులు వారికి సేవ చేయుచు, మిక్కిలి అనుభవమును సంపాదించుచున్నారు తిరిగి శాంతి వచ్చిన తరువాత వారు వ్రణ సేవ చేయుటకు ఈ అనుభవమువలన వారికి మరింత నైపుణ్యము లభించును. మీరు భారత సైనిక వైద్య దళములో చేరుటకు ఇప్పుడే త్వరపడవలెను.

అర్హతలు దరఖాస్తుదారులు మిలిటరీ విధిని నెరవేర్చు సామర్థ్యముగలిగి, 45 సంవత్సరములకు లోపుగా వయస్సు కలిగి యుండవలెను. వారు ఎల్. ఎం. ఎస్. డిగ్రీగాని, ఎల్. ఎస్. ఎమ్. ఎస్. డిగ్రీగాని, ఎల్. ఎమ్. ఎఫ్. డిగ్రీగాని, ఎల్. ఎమ్. పి. డిగ్రీగాని, లేదా వీటిలో దేనితోనయిన సమానమగు డిగ్రీగాని కలిగి యుండవలెను.

ఉద్యోగపు షరతులు.

"ఏ" క్లాసు ఉద్యోగము. ఇందులోని వైద్యులు అన్నిచోట్లనూ పని చెయ్యడం యును విదేశములందు వైద్యులుగా పని చేయ అనుభవము సంపాదించుటకు వీరు కలదు ప్రమోషనును సంపాదించుటకు అవకాశములు కలవు. నెలకు రు 400 లతో సెకండ్ లెఫ్టినెంట్‌గా చేరి, నెలకు రు 1400 ల జీతము యివ్వబడును లెఫ్టినెంట్ కర్నల్ వరకు ప్రమోషను పొందుటకు అవకాశమున్నది

"బి" క్లాసు ఉద్యోగము. ఇందులోని వైద్యులు ఇండియా నరి హద్దుల లోపలనే పని చేయుదురు. ఈ క్లాసులో పెద్ద ప్రమోషను లేదు. నెలకు రు. 250 లతో సెకండ్ లెఫ్టినెంట్‌గా చేరి, నెలకు రు. 650 లతో లెఫ్టి. వరకు ప్రమోషను పొందవచ్చును

రెండు క్లాసులకు అలవెన్సులు.

స్పెషలిస్టుల జీతము: స్పెషలిస్టుగా నియమింపబడు వైద్యులకు జీతముపై నెలకు రు 100 అదనముగా యివ్వబడును కొన్ని ప్రత్యేక ఉద్యోగములలో నియమించుబడు వారికి జీతముపై నెలకు రు 30 లు మొదలు రు. 240 వరకు వుండును

బాటిల్ అలవెన్సు. మొదట ఉద్యోగములో చేరినప్పుడు రు. 733 లు.

అద్యాన్సు జీతము. మొదట ఉద్యోగములో చేరినప్పుడు రు 300 లు వరకు యివ్వబడును

గ్రాట్యుయిటీ: సగటున ఒక నెల జీతము ప్రతి సంవత్సరము అదనముగా యివ్వబడును ఇది యంతయు వైద్య దళమునుండి వెళ్ళిపోవునప్పుడు యివ్వబడును అవయవ నష్టము, కుటుంబము, జీతంతువుల పెన్షనులు, పిల్లలకు విద్య నిమిత్తము అలవెన్సులు మొదలగునవి నిబంధనల ననుసరించి యివ్వబడును. సెపరేషను అలవెన్సు. ప్రయాణముల అలవెన్సులు. సెలవు కన్సెషనులు భారత కొల్వుల సైన్యములోని ఇతర సైనికోద్యోగులకు యిచ్చునటులే యివ్వబడును

రాష్ట్రీయ వైద్యశాఖవారి యొద్దనుంచి (నర్సింగ్ జనరల్, లేక, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ హాస్పిటల్స్) గాని, ఆఫీసర్స్ కమాండింగ్, ఇండియన్ మిలిటరీ హాస్పిటల్స్ వద్ద నుంచిగాని, డైరెక్టర్ ఆఫ్ సర్వీసెస్, ఆ. హెచ్ క్యు., న్యూ ఢిల్లీ వద్దనుంచిగాని, డైరెక్టర్ జనరల్, ఇండియన్ మెడికల్ సర్వీస్, న్యూ ఢిల్లీ వద్దనుంచిగాని వివరములు పొందవచ్చును

Indian Army Medical Corps

వార్తావళి

పెనుగొండలో బాబయ్య ఉరుసు మే 22 నుంచి 31 దాకా జరిగింది. నీళ్లు లేక ప్రజలు ఇబ్బందిపడ్డారు. ప్యాసింజరు బండ్లలో స్థలంలేక, జట్కాల వాగన్ల లో యాత్రికులు ప్రయాణంచేశారు. (స్వ.వి.)

తెనాలిలో స్థానిక సాయిభక్త సమాజం (రిజిస్టర్డు) వారు సాయిబాబా మందిర శంకుస్థాపన జరిపారు. (స్వ.వి.)

గూడూరుతాలూకా పుచిటిపాలెంలో మే 30 న వెన్నూరి వంకటస్వామిగారి అధ్యక్షతను గ్రామరైతు సంఘ సభ్యులు సమావేశమైనారు. కిరసనాయిల్ లేక రైతులు ఇబ్బందిపడుతున్నందున తహశీల్దారు దగ్గిరికి రాయబారం నెళ్లదలచారు.

గూడూరుజిల్లా తిప్పవరప్పాడులో సీ. రాఘవయ్యగారి అధ్యక్షతను మైకా గని కూలీల సభజరిగింది. వల్లం పెంచలయ్యగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ధర్మవరం బెంచికోర్టుకు జె. హెచ్. సంజీవరావుగారిని ప్రెసిడెంట్‌గా ప్రభుత్వం నియమించారు. (స్వ. వి.)

సంటూరుజిల్లా బలపరంలో భావనారుషిస్వామి ఉత్సవాలు జయప్రదంగా జరిగినవి.

పల్నాడుతాలూకా కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్యసమావేశం మే 30, 31 లలో రామాపురంలో జరిగింది.

తిరుపతి దేవస్థానం బీదల శరణాలయంలో టి. ఆస్టిన్ (అడ్వైజరు) ది. బ. గోపతి నారాయణస్వామిగార్లు చాయాపటాలను సీ. రామస్వామిరెడ్డి (దేవస్థానం ఆక్టింగ్ కమిషనరు) గారు నెల్లడిచేశారు.

తెనాలి పంచాయతీ బోర్డుకు కూలరామకుటుంబరావు శ్రేష్ఠి గారు సభ్యులుగా ఎన్నిక అయినారు. (స్వ.వి.)

రాజమండ్రి కృష్ణారావుపేట యువకులు పి. వెంటయ్యగారి అధ్యక్షతన సమావేశమైనారు. యువజన సంఘాన్ని స్థాపించి పి. వెంటయ్యగారు అధ్యక్షులుగా వి. వి. ఆచారిగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

లేఖాంశములు

ఆంధ్రరాష్ట్ర ముదిరాజసంఘ బాలబాలికలకు ఉపకారవేతనా లిస్తామని ఆ సంఘం అధ్యక్షులు గాలం వీరరాఘవయ్యగారు ఒంగోలునుంచి వ్రాస్తున్నారు. దరఖాస్తురుసుం, 1 ఫారంవారికి రూపాయి 4 ఫారం వారికి 2 రూలు. ఇంటర్మీడియట్ వారికి 4 రూ. లు. మనిఆర్డరు ద్వారా పంపి అచ్చు దరఖాస్తు ఫారాలు పొందవచ్చునని వారు తెలుపుచున్నారు.

తెనాలిలోని చుండూరివారి వైశ్య హాస్టలులో 5 గురు బీదవిద్యార్థులకుఉచిత భోజన నివాసములు ఏర్పాటు చేయబడినవనీ, ఒక సంస్కృత, కాలేజివిద్యార్థికి వసతి ఉంటుందనీ దరఖాస్తులు ఈ 20 లోగా పంపుకోవాలనీ మేనేజింగ్ ట్రస్టీ మందూరి హనుమంతరావుగారు తెలియజేస్తున్నారు. (స్వ. వి.)

ఎరువులు, పనిముట్లు పంపకం

కర్నూలు, జూన్ 3: అప్పులు పెట్టుకొని పొలాలు రైతులపక్షమున చెయ్యాలనీ, ఎరువులు, వ్యవసాయం పని ముట్లు పంపకానికి రైతుసంఘం తోడ్పాటు పొందాలనీ జిల్లా రైతు సంఘం తరపున నర్రి స్వామిరెడ్డి పుల్లారెడ్డిగార్లు జిల్లా వ్యవసాయశాఖాధికారిని కోరారు.

ఉ. విశాఖ కరువు నిధి

అనకాపల్లి పాపు ఎంప్లాయీస్ యూనియన్ వారు సంఘ సభ్యులనుంచి వసూలు పరచిన 20 రూ. లను ఈ. వి. కరువు నిధికి గాను "పీపుల్స్ రిలీఫ్ కమిటీ" వారికి పంపారు.

కూరగాయలు నిలవుంటున్నవి

బాపట్ల, జూన్ 2: రైల్వే అధికారులు ఎనుమతి ఆపినందున కూరగాయలు రాసుల కొద్దీ నిలవ వుంటున్నవి. సరి అయిన ధరలురాకను, ఖర్చుకాకను కూరగాయలు పంపించే బీద రైతులు అల్లాడిపోతున్నారు.

పెరోలు పొడిగింపు

కడపజిల్లా రైతునాయకులు వై. వి. కొండారెడ్డిగారిపెరోలు, (భార్యకు జబ్బు చేసినందున) 12 దాకా పొడిగించినారు.

కలరా

గూడూరు కార్మికపేటలో మే 25 - 30 ల మధ్య 6 మందికి కలరా సోకి, 5 గురు చనిపోయారు.

బియ్యము ధరల హెచ్చింపు

బీరాల, జూన్ 2: ఢిల్లీ భోగాలు ధాన్యము, బియ్యము, ప్రత్యేక తరగతిని నిర్బంధిస్తూ జిల్లా కలెక్టరు ఉత్తరువు లివ్వగా, ఈ వరకు మొదటి తరగతిలో ఉండేవి. ఈ మార్పువల్ల ఢిల్లీ భోగాల ధాన్యము ధర యింటిరియల్ మణానకు 6-4-6 నుంచి 6-8-0 కునూ, బియ్యము ధర 8-11-3 నుంచి 9-7-3 కు మార్చబడినవి. (స్వ. వి.)

కర్నూలు జిల్లా ఆహారస్థితి

జిల్లాసంఘ సమావేశం

కర్నూలు, జూన్ 3: జిల్లా ఆహార సంఘ సమావేశం కలెక్టరు అధ్యక్షతను నిన్న జరిగింది. ప్రభుత్వం గోధుమలకు యిస్తున్న ద్రవ్యసహాయం ఇటీవల ఆపుచేసినందున వాటి ధర పెరిగిందని పలువురు సభ్యులు అన్నారు. ఉత్తర హిందూస్థానం నుంచి వచ్చే గోధుమలకంటె ఆస్ట్రేలియా పరుకు మంచిదికాదనీ, ప్రభుత్వం రూపాయికి 2¼ పడి ధర నిర్ణయించినందున బియ్యంకంటె ధర ఎక్కువయి ప్రజలు ఇబ్బందిపడుతున్నారనీ బి. పి. శేషారెడ్డిగారు తెలిపారు. యిష్టం లేకుంటే కొనకుండా ఉండవచ్చు కదా అని కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు అన్నదానికి ఇవి కూడా కొనకుంటే అవసరాలు తీర్చుకోలేమని శేషారెడ్డిగారు జబాబు చెప్పారు. సభ్యులు చెప్పినదానిని అధ్యక్షులు ఆలోచిస్తామన్నారు. వ్యవసాయానికి కావలసినంత ఇనుప సామానులు దొరక్క ప్రజలు కష్టపడుతున్నారన్నదానికి, సనిముట్లుచేసి ఇవ్వడానికి కమ్మరులు ముందుకువస్తే - ఇనుం తెప్పించి ఇస్తాము. అదీ కాక, బండిచక్రాలకు పట్టాలు 500 జతలు వచ్చినవి, ప్రతి తాలూకాకు, 25 లేక 30 చొప్పున పరఫరా చెయ్యబడునని వ్యవసాయ శాఖాధికారి తెలిపారు. అవని కంట్రాక్టరులకు యినుప పట్టాలు ముఖ్యంగా కావాలని ఫారెస్టు ఆఫీసరు చెప్పారు. పట్టాల సరఫరాకు మ్యునిసిపల్ కేంద్రంలో ఒక్కొక్కరు చొప్పున ఏర్పాటుచేశామనీ నంద్యాలలోని ఏజెంటు దుకాణం తెరవడం లేదనీ వ్యవసాయ శాఖాధికారి అన్నారు. కో ఆపరేటివ్ సొసైటీలు ధాన్యసేకరణ చేస్తున్నా స్టోర్సున్న చోట్ల వర్తకులు సరఫరా చెయ్యడానికి ఉత్తరువు లివ్వబడుతూన్నవని కెబుతూ నిద్దలూరులో ఈ పద్ధతిని తాసీల్దారు అమల్లో పెట్టాడని చెప్పారు. ఈ విషయం ఆత్రోచిస్తామని జిల్లాకలెక్టరు అన్నారు.

నూలు, వస్త్ర వ్యాపార్ల సభ

ఫిర్కా వస్త్ర, నూలు వర్తకులసభ మే 28 న మోరిలో లక్కింశెట్టి వీరమల్లయ్యగారి అధ్యక్షతను జరిగింది. బిందా శివాచార్యులుగారు ఉపన్యసించారు. వర్తకు జెవరైనా కంట్రోలు రేటుకు మించి బట్టలుగానీ, నూలుగానీ అమ్మినట్లు రుజువయిన సాక్ష్యంతో పట్టియిచ్చినవారికి 10 రూపాయలు బహుమతీ ఇవ్వటానికి తీర్మానించారు. లక్కింశెట్టి వీరమల్లయ్యగారు అధ్యక్షులుగా చింతా శంకరశాస్త్రిగారు కార్యదర్శిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

రాడికల్ పార్టీ

అత్తిలి (ప. గోదావరి) లో ప్రారంభమైన రాడికల్ డెమొక్రటిక్ పార్టీ వారి రాజకీయ పాఠశాల మే 30 న సమాప్తమైనది. యం. వి. శాస్త్రి, యం. గయాజద్దీన్, జి. యన్. హరిమున్నగు వారు రాజ్యపాఠాలు చెప్పారు. 30 తే సాయంత్రం జిల్లా పార్టీ యాజమాన్యాన బహిరంగసభ జరిగింది. యం. వి. శాస్త్రిగారు అధ్యక్షత వహించారు. జి. యన్. హరిగారు ఉపన్యసించారు. పెమ్మరాజు వేంకటరావుగారు పార్టీవిభాగం వివరించారు. 31 న మీనవల్లూరులో ఒక సభ జరిగింది.

ట్రేడ్ యూనియన్ సభా ప్రతినిధులు

అనకాపల్లి పాపు ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశంలో చ. గురునాథం, పిప్పళ్ల అచ్యుతరామయ్య (కార్యదర్శి, సహాయ కార్యదర్శులు) గార్లను ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ మహాసభకు ప్రతినిధులనుగా పంపనిశ్చయించారు.

రాజమండ్రిలోని రైల్వే, మ్యునిసిపాలిటీ, పేపర్ మిల్సు, జట్టు, కలపఅతిథి మొదలైన 18 కార్మిక సంఘాల వారు 5 వేలకు మించిన సభ్యులనుంచి 106 ప్రతినిధులను ఆంధ్రరాష్ట్ర ట్రేడ్ యూనియన్ మహాసభకు ఎన్నుకొన్నారు.

శ్రీ శ్రీ బెజవాడ బాపనయ్యగారు

ఫ్రెంచి ఇండియా లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు, పరాసు భాషావేత్త శ్రీ బెజవాడ బాపనయ్య నాయుడుగారు పుదుచ్చేరిలో మే 29 న కాలం చేశారు.

యానాం ప్రముఖులు 31 న ఆంధ్ర యువజన క్లబ్‌లో సమావేశమై వారి మృతికి పరితాపం తెలిపారు. శ్రీ గిరి మాధవరాయుడుగారి అధ్యక్షతన సభలో పలువురు కీర్తిశేషుని గూర్చి మాట్లాడారు. వంతెస్తు రెడ్డినాయుడుగారు సాంఘిక పద్యాలు చదివారు.

కడపజిల్లా సమాజములో మకాక సభి జరిగినది. వారు మేయరుగా చేసినసేవను, ఆంధ్ర ఆంధ్ర పేటలకు చేసిన ఉపకారమును, స్మరించారు. పుదుచ్చేరిలోని వారి కుటుంబమునకు ఫరామర్శ తెలిపినారు. ఆనాడు ఊరిలో లాట్లన్నీ కట్టివేశారు.

పదవులకోసం వ్యసనపడకూడదు

కాళేశ్వరరావుగారి హెచ్చరిక

బెజవాడ, జూన్ 3: "రాజ్యాధికారం లాక్కొని ప్రజల మేలెంచి రాజ్యం చేయటానికి కాంగ్రెసువారికి ఎలాటి ఆక్షేపణ లేదు. కాని జాతి గౌరవప్రతిష్ఠలకు అనుగుణమైతేనే కాంగ్రెసు వారు పదవులు స్వీకరిస్తా"రని అయ్యదేవర కాళేశ్వరరావుగారు కంకిపాడు సభలో ఇవ్వాళ ఉపన్యసించారు. పదవీస్వీకరణను గూర్చి రాజగోపాలాచారిగారు ఈ మధ్య చేసిన ఉపన్యాసం ప్రస్తావిస్తూ మాట్లాడారు. "అంటుకు పెంపర్లాడితే లోకం దృష్టిలో దేశగౌరవం సన్నగిలుతుంది. అంతే కాక కాంగ్రెసు సాధించదలచిన విప్లవం బలహీన మౌతుంది."

కమ్యూనిస్టుల విషయమై కాళేశ్వరరావుగారు రాజగోపాలాచారిగారితో పూర్తిగా భేదించారు. కాంగ్రెస్ రాలపెట్టిన స్వాతంత్ర్య సాధన, జాతీయ పునర్నిర్మాణము సరిగా నెరవేరవలెనంటే సంస్థలో కట్టుక్రమ, విధేయతల అగత్యమును కనుక కాంగ్రెసు పూర్వరూ మరేరాజకీయ పార్టీలోను సభ్యులుగా ఉండరాదనే నియమం పెట్టవలెనని కాళేశ్వరరావుగారన్నారు.

ఉపన్యాస క్రమంలో కాళేశ్వరరావుగారు 'పాశ్చాత్యనాగరికతా దోషాలు తెలిపి లోకంలోను దేశంలోను సర్వరాజ్యం స్థాపించ నెంచి గాంధిజీ చేస్తున్న కృషిని వివరించారు.

ఆంధ్రులు కర్ణాటకాన్ని వదిలిపోవాలి

సాహిత్య సభలలో!

స్వభాషాభిమానుల కాంక్ష

బళ్లారి, జూన్ 3: మైదూరు తిరుమలాచార్యులుగారి అధ్యక్షతను బిల్లాకన్నడ సాహిత్యసభలు నిన్నను, మొన్నను జరిగినవి. ఆంధ్రులు కన్నడులకు ప్రసాదించిన మనోవికాసమును సభవారు అంగీకరిస్తూ కాంగ్రెసు స్వరాజ్యసూత్రాన్ననుసరించి ఆంధ్రులు కన్నడదేశాన్ని కన్నడులకు వదలి వెళ్ళిపోవాలని విద్వాన్ నాగేశ్వరశాస్త్రిగారు ఉపన్యసించారు. బళ్లారి మ్యునిసిపల్ హైస్కూలు కన్నడ ప్రశ్నపత్రాలను తెలుగులో అచ్చువేసినందులకు హెడ్మాస్టరుచర్యను సభలో ఖండించారు. అవవాని మ్యునిసిపల్ హైస్కూలులో కన్నడ తరగతులను ప్రారంభించాలన్నారు. కన్నడం తెలిసిన సంస్కృత పండితులనే నియమించాలనీ, కన్నడ ప్రాథమిక పాఠశాలలను ఎక్కువపెట్టాలనీ, పరవీధులపేర్లు కన్నడంలో వ్రాయించాలనీ, అవవాని, బళ్లారి మ్యునిసిపాలిటీలను కోరారు. పోస్టులు, పోలీసు శాఖల్లో బోర్డులుకన్నడంలోనే వ్రాయించగోరారు.

ద్వారం నాయుడుగారికి పౌరసన్మానం

శ్రీకాకుళం, జూన్ 2: యం. కృష్ణారావు నాయుడుగారి అధ్యక్షతను ద్వారం వెంకటస్వామినాయుడుగారికి పౌరసన్మానం జరిగింది. బి. వి. రమణయ్యశెట్టిగారు సన్మానసభ ప్రారంభించారు. విశ్వనాథ కవిరాజు, రంగారావునాయుడుగార్లు ఉపన్యసించారు. నాయుడుగారు సమాధానం చేశారు.

చేనేత సభ

భట్టిప్రోలు ఫిర్కా చేనేత పారిశ్రామికుల మహాసభ పలకరంలో కవుతరపు వెంకట్రామమూర్తిగారి అధ్యక్షతను మే 31 న జరిగింది. ప్రగడ కోటయ్య, దీపిభావనాసి, జొన్నాదుల చలపతిరావు, జొన్నాదుల వెంకటేశ్వరరావు, మాచర్ల వరదయ్య, ఆకురాతి సుబ్బారావుగార్లు ఉపన్యసించారు.

కమ్మహాస్టలుకు విరాళాలు

బళ్లారి, జూన్ 3: కమ్మహాస్టలు ఏర్పాటుకు తీవ్రకృషి జరుగుచున్నది. ముల్లంగి గూళప్ప, చెరుకూరి శీనప్ప, ముల్లంగి దొడ్డబసప్ప, శ్రీమతి కె. చెన్నబసమ్మగార్లు భూరివిరాళాలు యిస్తామన్నారు.

అసఫాలీ ఆరోగ్యం

పేగులలో నొప్పి

పంచగని, జూన్ 3: మహాత్మాగాంధీగారి కార్యదర్శి శ్రీ ప్యారేలాల్ గారు యీ విధంగా తెలుపుతున్నారు.

మహాత్మాగాంధీజీ అసఫాలీ దేహస్థితి విషయాలను కోరుతూ పంపిన లేఖకి ఆసఫాలీగారు యీ క్రింది విధముగా ప్రత్యుత్తరం పంపారు "మీరు నా ఆరోగ్యస్థితిని తెలుసుకొనగోరుతూ పంపినందుకు వందనములు. పేగులలో బాధగల్ల నేను మంచంపట్టియున్నాను. నొప్పి ఎల్లప్పుడూ ఉంటున్నది. కడు నీరసంగా నున్నది. రోగ నిదానం యింకా పూర్తికాలేదు. విల్లింగ్టన్ ఆసుపత్రిలో చికిత్స జాగ్రత్తగా పొందుచున్నాను. సరిగా నయమగుటకు కొంతకాలం పట్టవచ్చును." ఆసఫాలీ మిత్రులు ఊరికే ఆధైర్యం పడకుండా ఆతనికి భగవంతుడు దీర్ఘాయువును ప్రసాదించుట్లు, ప్రార్థించాలని గాంధీజీ విన్నవిస్తున్నారు. (ఆ. ప్రె.)

చక్కని కేశముల కిటుకు

వెంట్రుకలు పొడుగ్గా అందంగా వుండుకొనే మార్గం చాలా సులభం. స్వస్తిక్ పరిమళ కాస్టరాయిల్ వాడే వారందరికీ తెలుసీ కిటుకు సున్నితమైన పరిమళంగల ఈ తైలాన్ని రోజూ మర్దనా చేస్తే సరి.

స్వస్తిక్ కాంతి సబ్బు వాడి మాడండి। మీ శరీరకాంతి తప్పక వృద్ధి చేస్తుంది.

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లి., బొంబాయి, 15.

చిరునామా: 158 బి, ట్రాడ్స్, ఆ. టి., మదరాసు.

ప్రైజ్ బాండ్సులో పెట్టుబడిపెట్టుట "జీవితమార్గమును మార్చవచ్చును" అని 50,000 రూ. గెలుపొందిన అదృష్టవంతుడను చున్నాడు

జాన్యుఅరి 1945లో జరిగిన ప్రైజ్ బాండ్‌ల కలుపుమొత్తం ఫలితములు ప్రకటించినప్పుడు కలకత్తానివాసి పి. పి. ఘోష్‌గారు తాను పెట్టుబడి పెట్టిన 100 రూ॥లకు ఫలితముగా 50,000 రూ॥ల బహుమతి గెల్చాంది యదృష్టవంతుడనని గ్రహించెను. విలేఖరుల కొసంగిన వాగ్మూలములో శ్రీ ఘోష్‌గారట్లనిరి.

"100 రూపాయలకు నేను కొన్న ఒక ప్రైజ్ బాండ్ నాకు 50,000 రూపాయల మొదటి బహుమతులలో కొంత దానిని సంపాదించినదని చెప్పుటకు ఆనందించుచున్నాను.

ఈ బాండ్‌లను కొనుట ఒక భద్రమైన పెట్టుబడి, మరియు, యుద్ధప్రయత్నమునకు సహకారమగుటయేగాక, జీవితమార్గమును మార్చివైచు అదృష్టతేనను పరీక్షించుటకు మంచి తరుణము.

నా బహుమతిసొమ్ము, ఏ విధమైన చిక్కును లేకుండ కలకత్తాలోనున్న రిజర్వ్ బేంక్‌నుండి తీసికొంటిని; మరియు, ఈ సందర్భములో వారు నాకు చూపిన మర్యాదకు వారి నభినందించుచున్నాను.

ఈ ప్రైజ్ బాండ్‌ల నింతవరకూ కొనకుండనున్నవారు, ఇంకను ఆలస్యము చేయక తక్షణము వానిని కొనెదరని హృదయపూర్వకముగ యాశించుచున్నాను." AAA.211

ప్రైజ్ బాండ్‌లు రెండు సంఖ్యలలోనున్నవి—100 రూపాయలవి, 10 రూపాయలవి. ఒక లక్ష 100 రూపాయల బాండ్‌లకు మొదటి బహుమతి 50,000 రూ॥ల, ఒక్కొకటి 20,000 రూ॥ల రెండవ బహుమతులు రెండు; ఒక్కొకటి 5,000 రూ॥ల మూడవ బహుమతులు రెండు. ఒక్కొక్క లక్ష 10 రూపాయల బాండ్‌లకు మొదటి బహుమతి 2,500 రూపాయలు; 1,250 రూ॥ల రెండవ బహుమతులు రెండు; ఒక్కొకటి 500 రూ॥ల మూడవ బహుమతులు మూడు; ఒక్కొకటి 250 రూ॥ల నాల్గవ బహుమతులు పది. 1949 జాన్యుఅరి వరకూ వానికి సంవత్సరమునకు రెండు పర్యాయములు కలుపులు జరుగును. 1949 జాన్యుఅరి వానిని డబ్బుగా తిరిగి మార్చవచ్చును. ప్రతి బాండ్‌ను గెలుపొందుటకు ఎనిమిది అవకాశములున్నవి; ఒకే బాండ్ అనేక పర్యాయములు గెలుపొందవచ్చును. ఇన్‌కంటాక్సు, సూపర్‌టాక్సు, ఎక్సెస్ ప్రాఫిట్స్‌టాక్సు, కార్పొరేషన్‌టాక్సు—ఇవి ఏమియు బహుమతి సొమ్మునకు వర్తించవు.

ప్రైజ్ బాండ్సును కొనుడు

ఆబిడి కలుపులో బహుమతి ధనము 4,00,000 రూ॥

మరుసటి కలుపు జూలై 1945

రిజర్వ్ బేంక్, మరియు ఇంపీరియల్ బేంక్‌ల అన్ని శాఖలనుండియు, గవర్నమెంటు ట్రెజరీలనుండియు, సబ్ ట్రెజరీలనుండియు, ఎక్కడనైనను నీవు ప్రైజ్ బాండ్‌లను కొనవచ్చును. నీవు కొనే బాండ్‌లకు ఏవిధమైన హద్దులులేవు.

అమ్మకము

ఆయిల్ టెక్సు పెల్లర్ స్టాండర్డు టైప్ "టాప్" ప్రెంక్ మాంచి పనితనము. ఎం. ఎ. ఎస్. అండ్ కంపెనీ, లాహోరు వారిచే తయారుచేయబడినది. పోల్ ఏజంట్లు:

M/s. Bhagwandas Fajkumar & Co.,
Lakshmi Niwas, Ramgali No 4,
Brandreth Road, Lahore.

విరేచన బద్ధకం

ఉపేక్ష చేయవద్దు

అట్లా చేస్తే

1. అలసట
2. జీవశక్తి సన్నగిలుట
3. ముఖముమీద ముడతలు
4. చర్మముమీద పొక్కులు
5. నోటి దుర్వాసన
6. తలనొప్పి
7. తలదిమ్ము
8. కడుపునొప్పి
9. శరీరతత్వము బలహీనమొందుట
10. ఇంకా యితర జబ్బులకు కారణమగును

విరేచనబద్ధకమును పోగొట్టి దానివల్ల కలుగు యితర జబ్బులను నివారించుటకు మీరు ఆదరపడవలసినది

కాస్టఫీన్ మాత్రమే

అని తీపిగానుండు చాకోలేట్ విరేచనకారి బిళ్లలు

CASTOPHENE

C.3

బహుమతి రు. 1000

మహత్తరమైన తాయెత్తులు డబ్బు తిరిగి ఇవ్వబడుతుందనే పూచీకింద

మాజిక్ తాయెత్తు

ఈ తాయెత్తుతో మీరు ఆదేశింపదలచిన వారెవరైనా సరే, పురుషుడు స్త్రీ గాని, ఎంత కఠినహృదయులైనా, గర్వంగల వారైనా మీకు మిక్కిలి బద్ధులైయుంటారు. వెల సాధారణపుది రు. 5/- ప్రత్యేకపుది రు. 11-4/లు మిక్కిలి ప్రత్యేకపుది రు. 21/లు

మహాలక్ష్మి తాయెత్తు

దరిద్రగ్రహాలన్నిటినీ పోగొట్టును. ఉద్యోగంలేనివారికుద్యోగం, ఉద్యోగమున్నవారికి ప్రమోషనూ ఇప్పిస్తుంది. వ్యాపారంలో లాభం లాటరీ మొదలైనవాటిలో విజయం. వెల రు. 5/- ప్రత్యేకపుది రు. 11-4/-

నవగ్రహ యంత్రం

ప్రపంచంలో మిక్కిలి పటుతరమైన యంత్రం దరిద్రగ్రహాలపెరుపు తొలగిస్తుంది. దయ్యాలు, భూతాలబాధ పోగొట్టుతుంది, అగ్ని, పిడుగు, శత్రువులు మొదలైన ప్రమాదాలనుంచి రక్షిస్తుంది. యుద్ధాలలోనూ, అంటు జాడ్యాలలోనూ కాటుకాలలోనూ అద్వితీయంగా సంరక్షిస్తుంది. పరీక్షలలో జయం, జీర్ణవ్యాధుల నివారణ. వెల రు. 5/- ప్రత్యేకపుది రు. 11-4/- పోస్టేజి -/5/-లు అదనంకానీ ఏ రైండైనా ఒకమారు ఆర్డరుచేసి చూడండి.

ఈ తాయెత్తులు ప్రత్యేకసమయంలో నిబంధనల ననుసరించి చెయ్యబడినవి. కావలసినవారు పరీక్షకై కొనదగినవి. 1000 లు బహుమతి ఇవ్వబడుతుంది. 4 ఆణాలస్టాంపులతో పంపితే ఉత్తరాలకు జవాబు ఇవ్వబడుతుంది. ఇతర దేశాలనుంచి బి. పి. ఓలనుంచీ అయితే పోస్టేజితోసహా అడ్వాన్సుపంపాలి.

4(2-102)

PROFESSOR BENGAL MESMERISM HOUSE,
(A.P.1) JULLUNDUR CITY.

Kalapi
DONATED
TALCUM POWDER
KALAPI INDUSTRIES, BOMBAY

విజయ సిందూరము
(రిజిష్టరు)
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులదుడు రు. 4-0-0.
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు:- ఏలూరు.

ఋషిపనపాఠశాల (గురుకులం)

ఈ పాఠశాల చిత్తూరు జిల్లా కురబలకోట పోలీసుస్టేషనుకు నాలుగు మైళ్ళ దూరమున కొండ కనుమల కొండలలోయలలో సముద్రమట్టమునకు 2,300 అడుగుల యెత్తున ప్రవేశమున స్థాపింపబడినది.

ఇచ్చటి ప్రకృతిసౌందర్యము విద్యార్థులు ఆరోగ్యమునకు ఆకర్షకము, ఉత్సాహమునకు అనుకూలముగా నున్నది. ఇప్పటి 6 సంవత్సరములు మొదలు 16 సంవత్సరముల బాలురకు దివ్య గృహమగును. ప్రారంభ తరగతులకు స్కూలు ఫైనలు క్లాసువరకు 2 కుణ్ణ యు ఇంగ్లీషు స్కూలు ఫైనలు పరీక్షకు పంపబడుదురు.

బాలబాలికలు సంవత్సరాంతమువరకు ఈ పాఠ్యాయుల పోషణలో నుందురు. కోలుకు విద్యయే గాక వారి వారి యభిరుచి ననుసరించి చేతిపనులు గూడ నేర్పబడును. బాలికలకు కీణ, ఫీడిల్, సంగీతము నేర్పబడును.

ఈ సంస్థయందు గురుకులవాసము వలన విద్యార్థులు విద్యా విషయిక, సాంఘిక, నీతిక విషయములందు సర్వతోముఖాభివృద్ధి నొందుదురు.

14 సంవత్సరముల లోపల వయస్సు గలవారే చేర్చుకొనబడుదురు. ఖర్చులు, దస్తులు మొదలగు విశేషములను తెలిసికొనగోరువారు పాఠశాలలో ప్రవేశింపగోరువారు ప్రాస్పెక్టసుకు దరఖాస్తుఫారమునకు వ్రాసిన బడియగలరు.

Principal, ప్రిన్సిపాలు,
ఋషిపనపాల, ఋషివ్యాలి పోస్టు.
(చిత్తూరు జిల్లా)

ప్రకటన

ఇందుమూలముగా అందరికి తెలియజేయునది యేమనగా: గుంటూరుజిల్లా బాపట్ల తాలూకా మోటుపల్లిగ్రామ నివాసుడ సముద్రతీరమునందు యీక్రింద చూపబడిన కొలతలు గల తేకుకర్ర దొరికినది సదరు కర్ర స్వంతదారు లెవరైనా వున్న యెడల యీ నోటీసు ప్రచురపర్చిన ఆరు నెలలలోపల వారు మోటుపల్లి హేజర్లై తమ హక్కును నిరూపించి వస్తువును తీసుకొనవచ్చును. లేని యెడల సదరు వస్తువు వేలము వేయబడును.

కొలతలు

పొడవు	15 అ॥	9 అం॥
మట్టుకొలత ఒక చివర	10 అ॥	2 అం॥
రెండవ చివర	7½ అ॥	
మన్య	9 అ॥	

ఆ కర్రకు ఒక చివర రెండంగుళములు గలవు.

(సం) ఎ. రామచంద్రారెడ్డి,
రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, ఒంగోలు.

నారికురుపులకు

దివ్యౌషధము. వారంరోజులలో నివారణ గ్యారంటీ చేయబడును. పోస్టేజి అవ్వులోనుతో రు. 10-0-0 ముందుగా మొత్తం పైరం మనియార్డరు పంపినలో రిజిష్టర్ పోస్టుద్వారా పంపబడును. వివరములకు:-

నోరి వెంకట్రావుదీక్షితులు.
2 లైను, 5-గ్రాకెరోడ్డు, ఆనందపేట, గుంటూరు.

దత్తస్వీకారము

స్వస్తిశ్రీ పార్థివ నామ సంవత్సర వైశాఖ బ 5 లు 1-6-45 తేది పుష్కవారం ఉదయం 10 గంటల 4 నిముషాలకు శ్రవణా నక్షత్ర యుక్తకర్కాటక లగ్నపుష్కరాంశమందు నష్టమూడి వాస్తవ్యులు మ-రా-శ్రీ నోళ్లమూడి రామయ్యగారి ద్వితీయపుత్రుడు చి॥ లక్ష్మీపతిని తెనాలి, చినరావూరు గ్రామములో మా స్వగృహమందు దత్తస్వీకారము చేసుకొంటిమి గాన యిందుమూలకముగా అందరికి తెలియజేయడమైనది. ఇట్లు,

చినరావూరు 2-6-45. } సూర్యదేవర వెంకటప్పయ్య కిరి భార్య విశాలాక్షమ్మ.

ఉచితము!

1945-46 కాలండర్

మరియు 1945 ఇండియా మూడల్ పేనాలును, స్టాండర్డు న్యూగోల్డు దగలవటములుగల క్యాబలాగును ఉచితముగ నీయబడును. తక్కువ ఖరీదు కమ్మ పొదుపుకు రద్దగుటకు పూర్వమే వ్రాయువారికి 4 నూతన చేతిముద్రగుఱుతు, లొంబలు మోస్తరు ఉంగరములు రెండును, ఒక జత అంటుపోగులు ఒక లాకెట్టును గల సాంపిల్ సెట్ ఒకటి పంపబడును.

KARKHANA NAYA SONA,
Anarkali (A. M.) LAHORE.
4 (2-57)

కుష్ఠు, బొల్లి

వగైరా మేహమచ్చలు. వెగ. నవాయి వ్యాధులకు. గ్యారంటీ చికిత్స: క్యాబలాగు ఉచితము. జి. వి. రెడ్డి. ప్రొప్రయిటరు, వి. రెడ్డిఅండ్ కో. (రిజిష్టర్డు) గోపాలపురం. తూర్పుగోదావరి జిల్లా.

ఘనసారవందిని

శగలు, అంటు, గనేరియాకు వజ్రాయుధం అనుపాన చందిని సహా రూ.2—8—0.
పి. వి. పి. అండ్ కో., పెరిదేపి, నెల్లూరుజిల్లా.

రాష్ట్రాలలో మంత్రివర్గాలు

కాంగ్రెసు వైఖరి

(ఆంధ్రపత్రిక ప్రత్యేక వ్యాసము)

పంచనని, జూన్ 4: కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యుడు శ్రీ హరికృష్ణ మెహతా మాడుక్రోజులు గాంధీమహాత్మునితో చర్చించి బొంబాయి వెళ్ళిపోయినాడు. సామాన్య కాంగ్రెసు సభ్యులకు వస్తూఉన్న సందేహాలనుగురించిన్నీ చిక్కులను గురించిన్నీ గాంధీజీని ఆయన ప్రశ్నించినాడు. నిర్మాణ కార్యక్రమాన్ని గురించి చర్చించినారు. దేశములో ఉన్న ఈ నాటి ఆర్థిక స్థితిగతులను అనుసరించి గ్రామాలలో ఎక్కువగా నిర్మాణ కార్యక్రమము కొనసాగించవలెనని గాంధీజీ అభిప్రాయము.

ఈ నాడుపల్లెటూళ్లలో నిత్యకృత్యాలకు అవసరమయిన పదార్థములే దొరకకుండా ఉన్నవి. దొంగ అమ్మకము ఎక్కువయిపోయింది. ఈ సమస్యన్నీ ఒక్క సంస్థవల్లనూ పరిష్కారంకావు. అన్ని సంఘాలవారి సహకారమున్నూ ఈ సమస్యను పరిష్కారముచేయడానికి కావలెను. ఈపరిస్థితులలో కాంగ్రెసు వారు ఇతర సంస్థలతో కలిసి పనిచేయవచ్చునా అనేదిన్నీ కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమాన్ని జనసామాన్యము ఈనాటి పరిస్థితులలో హర్షిస్తుందా అనేదిన్నీ ఆలోచించవగిన ముఖ్యాంశాలు.

ఈ సందర్భములో కాంగ్రెసు వాదులు ఇతర సంస్థలతో సహకారము చేస్తూ తమ నిర్మాణానికి హాని లేకుండా ప్రజాసామాన్యాన్ని బాధిస్తున్న సమస్యలను పరిష్కారము చేయవలసిందని గాంధీజీ ఇదివరకే కాంగ్రెసు ప్రచారకులకు చెప్పినారు.

బ్రిటిషు హృదయములో ఏమాత్రము మార్పు వచ్చినా రాష్ట్రాలలో పదవీ స్వీకారాన్ని గాంధీజీ అంగీకరిస్తాడని పంచగిని వచ్చిన ప్రతివాదున్నూ హరికృష్ణ మెహతాబాతోసహా అందరూ అనుకొంటున్నారు.

ఇట్లా జరగడము అంటూవస్తే మధ్యకాలములో పని సాగడానికి ఏదో ఒక విధమయిన ప్రభుత్వాన్ని కేంద్రములో నెలకొల్పడానికి గాంధీజీ వర్కింగ్ కమిటీ వారిని ప్రోత్సాహపరుస్తానని పెద్దలు అభిప్రాయ పడుతున్నారు.

రాష్ట్రాలలో మంత్రివర్గములు ఏర్పడడము సులభము - ఖర్చుయున్నూ. వేసవి ప్రభుత్వ ఏర్పాటు వెల్లడిస్తానని అందరున్నూ ఢిల్లీ వంకచూస్తున్నారు.

కాంగ్రెసు అధికారవర్గమువారి వైఖరులో మార్పు రావడానికి కారణము లేకపోలేదు. దేశస్థితి మారుడు సంవత్సరాల నాటికిన్నీ నేటికిన్నీ ఎంతో తేడా ఉంది. అంతేకాదు ప్రజలలో అందులో ప్రత్యేకముగా కాంగ్రెసు ప్రజలలో మార్పు వచ్చింది.

12 చుంచులను విమానంమీద రవాణా

కరాచీ, జూన్ 3: ఈ వారంలో గవర్నమెంటువారు ఇండియా నుంచి ఇరాకునకు రవాణాచేసిన సామగ్రులలో 6 జతల తెల్ల చుంచులను సజీవంగా రవాణాచేసారు. వాటి నొక పెద్ద పంజరంలో పెట్టి మంచినీళ్లకు ఆహారమునకు సౌకర్యములు ఏర్పాటుచేసి హాయిగా, ఆర్జంటు టపా విమానంలో తీసికొని వెళ్లారు. పక్షులకు వ్యాధులు వస్తే అందుకు చికిత్సగా ఇంజక్షను చేయవలసిన టీకా రసి తయారు చేయు నిమిత్తమై ఇరాకు గవర్నమెంటు కావాలని కోరగా యీ తెల్ల చుంచులను ఇండియా నుంచి జరూరుగా రవాణా చేశారు.

బెంగాలు క్షామనివారణ

12 లక్షల డాలర్లు

అమెరికావారి సాయము

న్యూయార్కు, జూన్ 4: బెంగాలు-బీహారు-ఒరిస్సా రాష్ట్రాలలో క్షామ నివారణకు అమెరికాలో పది పట్టణాలవారు 12,00,000 (పన్నెండు లక్షల) డాలర్ల నిధిని ప్రోగుచేయ దలచినారు. హిందూదేశ క్షామనివారణకు అమెరికా సంఘము వారి కార్యదర్శి గిల్బర్ట్ స్టాట్ అనే ఆయన ఈ విషయము ఈనాడు వెల్లడించినాడు.

ఈ క్షామనివారణ నిధి కోసము సంయుక్త రాష్ట్రములలోనూ అమెరికాలో ఇంకా ఇతర ప్రాంతాలలో బాగా ప్రచారము జరిగింది. ఈ డబ్బుతో ఆహారద్రవ్యములు అవసరమయిన మందులు వగయిరాలు కొని కలకత్తా రేవుకు పంపించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

"గనో క్వెల్"

అన్ని వెగలను అద్భుతముగ తగ్గించును. ఇతరౌషధములకంటె మంచిది. అన్నిచోట్ల దొరకును.
ఈశ్వరఫార్మసీ, సబ్ ఆఫీసు, రాజమండ్రి.

బెలూన్ బాంబులు: అమెరికాకు ప్రమాదం

విపరీతమవుతుందని టోకియో ప్రచారం

న్యూయార్కు, జూన్ 4: ఆకాశంలో చాలా ఎత్తున ఎగురగలిగే బెలూనులు బాంబులతోను, చావుకు పెరువని సైమానికులతోను ఇకమీద విశేషంగా అమెరికామీదికి పంపబడునని జపాను ప్రచార మంత్రి లెఫ్టినెంటు జనరల్ షిగెనోరి కాజిమాగారు చెప్పినట్లు టోకియో రేడియో ప్రసారం యిక్కడ వినిపించింది.

ఈబెలూనులు పరిశోధనార్థం పైలెట్లులేకనే మార్చి 10 తేదినుండి అమెరికాపై పంపబడినవి. అప్పటినుండి ప్రతిరోజు వందలకొలది బెలూనులు వదలబడుచున్నవని కాజిమాగారు చెప్పారు.

ఈ బెలూనులు 9 మైళ్ల ఎత్తునకు ఎగురగలవనియు అవి అమెరికా చేరటానికి 100 గంటలు పట్టునని కూడా వారు తెలిపారు.

చర్చిల్ ప్రసంగం

1 వ పేజీ తరువాయి

ఇప్పుడు మరొక రకమైన జాతీయ ప్రభుత్వమే నీవ్వరచాను. ఇది జాతీయ ప్రభుత్వమేను. నేను కన్సర్వేటివ్ అభ్యర్థిగా జాతీయఅభ్యర్థిగా నుంచుంటున్నాను. ఇతరులుకూడా తాముజాతీయఅభ్యర్థులమని లిబరల్ పక్ష జాతీయఅభ్యర్థులమని చెప్పుకోవచ్చును గాక. ఎన్నికల రోజున మమ్మల్ని మద్దతుచేసేవారు సోర్టీ వారమని కాక జాతీయ అభ్యర్థులమని ఓటుచేయవలసినది.

లిబరల్ పక్షంవారి ప్రవర్తనకు చింతిస్తున్నాను. మనకూ సోషలిస్టులకూ ఉన్నంత వ్యత్యాసం నా ప్రభుత్వానికి లిబరల్సు కూలేదు. మన నాలుగేళ్ల ప్రణాళికలో సూచించిన దానికన్న భారమైనదీ, ఉత్సాహకరమైనదీ లిబరల్సుకు పూర్వం ఏనాడైనా లభించేదా?

సోషలిస్టు సిద్ధాంతాలు అమలు జరిగితే సంప్రదాయ సిద్ధంగా వస్తున్న లిబరల్ తత్వం వ్యత్యస్తమై పోతుంది. మా ప్రభుత్వానికి స్వాతంత్ర్య ప్రియత్వం ఉన్నది. న్యాయ ఔదార్యాలకు బద్ధులం. వారికన్న మేము ప్రజలమన్నవలకు సౌకర్యం కామా? సోషలిస్టులువస్తే స్థిర చరాస్తులేగాదు, ఏ విధమైన ఆస్తులూ కూడా నిలవవు. ఇక స్వేచ్ఛమాట చెప్పాలా? శేషమైనా దక్కదు. చూడండి. ఇవ్వారటికికూడా వాళ్లు అన్నిరకాల అదుపాజ్ఞలు, కంట్రోల్స్ అవసరమంటారు. యుద్ధకాలపు బాధలుగా ఎంచక ఇవేమో తియ్యతియ్యని తినుబండారాలను కొంటారు.

కిళ్లరాజ్యంవస్తే కూచోమంటే కూచోవాలి. నుంచోమంటే నుంచోవాలి అన్నిటికి దొరతనమే ప్రమాణమై పోతుంది. ఆటంకాన్ని సహించనే సహించరు. ఈ ప్రాచీన ఇంగ్లండులో, ఈగ్రేట్ బ్రిటన్‌లో ఈ దిగంత విశ్రాంతకీర్తి విభవమైన యీ దీవిలో లోకమందలి నిరాటంక స్వేచ్ఛాప్రజాతంత్రానికి లాలిపాటలుపాడి కోట బురుజులు కట్టినయీ లండన్‌లో పని చినటము, చెప్పినది చేయటముగా నియమని బద్ధులమైపోయి చిన్నవనికీ పెద్దవనికీ సమస్తానికీ జెప్పచేతలలోపడి నడుచుకుంటామా? మన కది యిష్టమేనా? సోషలిస్టులువస్తే పార్లమెంటుకు స్వేచ్ఛ తప్పిపోతుంది.

సోషలిజం ప్రచారం చేసేవాళ్లు వాళ్లు చెప్పే వాటి తాత్పర్యమేమో తెలిస్తే జడుసుకుంటారు కాని పాపం తెలుసుకోలేకుండా ఉన్నారు. వాళ్ళ తీరు అది.

ఇక నా సంగతి స్వేచ్ఛగా ఎన్నికలు జరిగి ఏర్పడే పార్లమెంటులో ఏ శాసనాలు ముంజూరు చేస్తారో వాటికి లోబడి వ్యక్తి స్వేచ్ఛను రక్షిస్తాను. దొరతనం ఎంత బలిష్ఠమైనప్పటికీ విమర్శించే హక్కు సామాన్య ప్రజలకున్నదని సమర్థిస్తాను. శభిమనిపిస్తే తగ్గ హంస ఉంటే ఆ కొరరవాన్ని బర్తరఫు చేసే హక్కు ఉన్నదంటాను.

సోషలిస్టు దొరతనం వస్తే చాలా మూలా లేకుండా బ్రిటన్ పరపతితో చెలగాట మాడుతారు. వాళ్లు వస్తే ధనరాసిని మాత్రం వృద్ధి చేస్తారు. మేము పన్నుల భారాన్ని ధనికుల మీద పేదల మీద వారి వారి త్రాణను బట్టి విధిస్తాము.

మీరు నాకు ఓటిచ్చి గెలిపిస్తే సుఖిస్తామనకోవద్దు. కష్టార్జితాలభలితం ఆపామీలకు దక్కవలెననే మేము కంకణం కట్టుకు కూచున్నాము." అని చర్చిల్ చెప్పాడు.

"యుద్ధం గెలిచిన యోధులు స్వగృహాలకు చేరుకునేప్పటికి తగు మాత్రమే అయినా స్థిర సంపద ఉండవలెనని, మర్విధి వల్ల భగ్నులు కాకుండా కాపుదల ఏర్పడవలెనని బ్రిటిషు ప్రజలు స్వేచ్ఛగా జీవితనిర్వహణ యోజనలుచేసుకోవలెనని మేము కోరుతున్నాము."

భద్రతా శాసనంలో ఒక ప్రకరణం సమాప్తం

లండను, జూన్ 5: సాన్ ఫ్రాన్సిస్కో సభా సమితివారు భద్రతా శాసనంలో ఒక ప్రకరణం ఆమోదించారు. తగినంత సౌకర్యంగా తేల్చ ప్రయత్నించి, ఫలించకపోతే బలప్రయోగం చేయవలసినదే ఈ ప్రకరణ విషయము.

వీటిలో విషయాన అగ్రపందకం స్తంభించిన స్థితిలోనే యింకా ఉన్నా సభా లక్ష్యాలలో ముఖ్యమైన భద్రత నివారణకుగాను యీ మాత్రమైనా జరిగిందని సమితి పెద్ద కామిల్లా పొన్నప్పా పేర్కొన్నాడు.

శాంతికి బెదరింపుగానీ, శాంతి భంగంగానీ, భద్రతకు కార్యాంగాని ఎలాటిది అని నిర్ణయించే హక్కు ఇంగువ్వల భద్రతా కూటానికి కలుగుతుంది. శాంతి భద్రతల రక్షకుగాని, పునః స్థాపనకుగాని ఆవశ్యకమైన విధంగా ప్రవర్తించే హక్కున్నూ ఉంటుంది. 11 గురు సభ్యులతో కూడిన భద్రతాకూటం కొత్త వ్యవస్థలో శాంతి విధాత్రిగా ప్రవర్తిస్తుంది. దీనికి అంతర్జాతీయ సాయుధబలగం అండగా ఉంటుంది. సేనాసమితి పెత్తనానా యీ బలగం ఉంటుంది. సద్దుబాటు ప్రయత్నాలు విఫల ఇతరోపాయాలు పలించనపుడు యీ బలగం పోయి చెయ్యిచేసుకుంటుంది.

రష్యన్ల పేచీ

సాన్ ఫ్రాన్సిస్కో, జూన్ 4: సెక్యూరిటీ కౌన్సిలువారి ఎరుటకు పోయే యేతగవుగాని అయిగు అగ్రరాజ్యాల ప్రతినిధులు వీటిలోపలి లోబడి యుండాలని రష్యనులు పెట్టిన పేచీ చాలా వివాదగ్రస్తమై, చాలామంది ప్రతినిధులకు దిగ్భ్రమ గొల్పింది. వీటిలో అధికారం ఆపద్ధతిలో లేకపోయినట్లయితే రష్యాపని క్రిందైపోతుందని రష్యా ప్రతినిధి ఆండ్రూ గ్రోమికో గారు తన నేతస్టాలిన్ కు చెప్పడనటం చాలా ఆశ్చర్య కారణమైంది. తనకు వీటిలో అధికారం లేకపోతే ప్రపంచ ప్రణాళికనే తృణీకరిస్తామని రష్యాపట్టుపట్టడం ఆశాభంగంగా ఉంది. ఈ మాటకువస్తే మిగతా నాలుగు రాజ్యాలు కూడా అలాగే పట్టుపట్టితే యింకా ప్రపంచ భద్రతాప్రణాళిక అనేది యేది? ఇంకా 18 విషయాలలో రష్యా వారు తమమాటే చెల్లాలని పేరం సాగిస్తున్నారు. (అ. అ. ప్రె.)

చినెన్ ద్వీపకల్ప విచ్ఛేదన

ఒకినావాలో అమెరికన్ విజయం

లండన్, జూన్ 4: ఒకినావాయందలి అమెరికన్ బలాలు ఆదివి దక్షిణాన గల చినెన్ పెనిన్సులాలు ఛేదించి వేరుచేశాయని అడ్మిరల్ నిమిట్జు ప్రకటన తెలుపుచున్నది. వెనుక జపాను బలాలకు సమృద్ధి సన్నయిలు అందచేయుటకు వీలుగా నుండే నగానుసుకు అఘాత ప్రాంతం యిపుడు మిత్ర బలాలకు వశమైనది. చిన్నెన పెన్సిన్సులా తీరానే అమెరికనులు యిపుడు దిగినారు. ఆపెన్సిన్సులాను పూర్తిగా చుట్టుముట్టుటకు మిత్రబలాలు యీ రీతిని పలుప్రాంతాలలో దండయాత్ర సాగింపగలవు. జపాను బలాలు అక్కడి నుంచి కొంత ఉపసంహరిస్తున్నట్లు సూచనలు కన్పిస్తున్నవి.

చాలా నష్టాలతో కూడిన

నౌకాయుద్ధాలు

ఒకినావా ప్రాంతాన జపాను ఆత్మవిధ్వంసక విమానాలు నావలు నిర్లక్ష్యముగా పోరాడుచున్న కారణమున యీ నెలలజరిగిన యుద్ధాలలో మిత్రనావలు చాలా దెబ్బతిన్నవని రాయిటరు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. ఇదేరీతిని యీక మీదటకూడ అనంతలంగా జపానువారి ప్రతినావ విమానము ఎట్టినష్టానికైనా జపకుండా జపాను రాజుకొరకై త్యాగంచేయ సిద్ధంగా నున్నవని కూడా టోకియో రేడియో ప్రకటించింది.

ఒకినావా యుద్ధం ఆభాసం

న్యూయార్కు, జూన్ 4: ఒకినావా యుద్ధం మిత్రబలాలు తమ లక్ష్యము నుకొంత సాధించుకోగల్గినప్పటికి అక్కడి యుద్ధఫలితం ఆభాసంగానే పరిణమించినదని డేవిడ్ లారెన్స్ అను నతడు న్యూయార్క్ సన్ అనే పత్రికకు నేడు వ్రాసెను. కెరల్ హార్బరులో విదిలైపెవిలియరి అధమధ్తరంలె ఒకినావాలో మిత్రబలాల సేనానుల అసమర్థత మరింత హీనం గానుండెనని ఇచటు అనుచున్నాడు ఆ దీవిలో నష్టమైన మిత్రసైనికుల సంఖ్య యిపుడిపుడే బయటపడుచున్నదనియు అమెరికనులు తమ లక్ష్యాన్ని కొంతవరకు సాధించినప్పటికి ఒకినావా దండయాత్ర చర్యలఫలితాలు నిజముగా మిక్కిలి ప్రతికూలముగానే నుండెననియు యీ విలేఖరి వ్రాస్తున్నాడు. మార్చి 18 నుండి మే 29 వరకు ఒకినావాలో 10321 మంది నష్టమైనారని, 27704 గాయపడినారని ట్రూమాన్ అధ్యక్షుడు వర్తమానం నాడు ప్రకటించారు. బరిపోయిన జపాను సైనికుల సంఖ్య అమెరికనుల సంఖ్యకు దాదాపు ఆరురెట్లు ఎక్కువ యని ఆ ప్రకటన తెలిపెను.

మద్రాసు ప్రొవిన్షియల్

హోమియోపతిక్ మెడికల్ కాలేజి అండ్ హాస్పిటాల్,

నరసాపురం. (కృష్ణాజిల్లా)

ప్రిన్సిపాల్-డాక్టరు: యం. గురురాజు, Post Graduate of Homoeopathy (U. S. America).

ఈ కాలేజి 1945 ఆగస్టు 1-వ తేదీనుండి తెరువబడును. 6 సంవత్సరములు యితర కాలేజీలలో యొనగబడు సంపూర్ణశిక్షణ, యిచ్చట నిపుణులగు ప్రొఫెసర్లచే 2 సంవత్సరములలో నేర్పబడును. రసీదుము S. S. L. C. యోగ్యతగలవా రందరు దరఖాస్తు చేయవచ్చును. ప్రాస్పెక్టసు, దరఖాస్తుఫారములకు నాల్గువాలు తపాలబిళ్లలతో కాలేజి, రిజిస్ట్రారుకు వ్రాయవలయును.

డాక్టరు ఇ. రామగోపాలరావు,
రిజిస్ట్రారు.

'కృషి' పుష్కర ప్రత్యేక సంచిక

(రత్నగర్భ) 250 పేజీలు. పోస్టేజితో సహా రు 3-0-0.

1. ఆంధ్రదేశంలోని వివిధప్రాంతాల ప్రముఖ పారిశ్రామిక, వాణిజ్య, వైజ్ఞానికవేత్తల, టెక్నీషియనుల జీవితాలు ఫోటోలతో సహా కావాలి. 2. పారిశ్రామిక, వాణిజ్య సంస్థల చరిత్రలు, ఫోటోలతోసహా. 3. ఆంధ్రదేశంలో చేయదగిన ప్రాంతాలలో చిన్న పెద్ద ప్రాజెక్టులు కావాలి? వాటివల్ల సాగయ్యే భూమి? విస్తీర్ణ మెంత? వాటికి ఉజ్జాయింపుగా యెంత ఖర్చవుతుంది? 4. ఆంధ్రదేశపు ఖనిజ, అటవీ, సంపద వాటిని పారిశ్రామికముగా ఉపయోగించుకునే విధానము. 5. ఆంధ్రదేశంలో యెచ్చటెచ్చ చేయదగిన పరిశ్రమలు స్థాపించడానికి అవకాశమున్నది. వాటి స్థాపనకు పెట్టుబడి ఎస్టిమేట్లతో సహా. 6. వైజ్ఞానిక, వ్యవసాయ, పశు, సంబంధమైన వ్యాసాలు. పై విషయాలమీద అనుభవజ్ఞులచేత వ్రాయబడిన వ్యాసాలు కావాలి. వ్యాసమునకు తగిన పారితోషిక మొసగబడును. 'రత్నగర్భ' ప్రతులు కావలసిన వారు జూన్ 15-వ తేదీలోగా మనేజరుగారు చేయాలి.

మేనేజరు, కృషి, బెజవాడ.

అత్యుత్కృష్టము, శక్తివంతము

మేహ (మూత్రవాళి) వ్యాధులు, స్త్రీల కుసుమ వ్యాధులు, పాడిచన్లు, నోటిలూత, తీర్గించిన సెగ (గనేరియా) మొదలగు వ్యాధులను, మా

హేమ సుందర రసము

నిర్మూలించును. అనుపానము, పత్యము మందులో తెలుపబడును. 20 దినములకు 1 తుం రూ. 4/- పోస్టుఖర్చు 12 అ. ప్రత్యేకం.

మావద్ద యింకను సమస్త ఆయుర్వేదౌషధములు లభించును.

చరకాశ్రమము: 93, పట్నంబజారు :: గుంటూరు.

బ్రాంచీలు: 1. భువ్వంపెట్టు. 2. తొంటెపువారి బిల్డింగ్, రాజమండ్రి. 3. పోస్టాఫీసుయెదుట, నరసాపురం. 4. కొత్తబజారు, వరంగల్. 5. ఒంగోలు. 6. 2922, నాలాబజారు, సికింద్రాబాదు.

AAA 169

కాళీగాయున్నవి

గ్రౌండ్ ఆఫీసర్ల ఉద్యోగాలు

మంచి విద్యావంతులై, 28 నుండి 45 సంవత్సరములలోగా వయస్సుగల పురుషులు కమిషన్డ్ ఉద్యోగాలకు తక్షణమే కావలసియున్నారు. రాయల్ ఇండియన్ నైమానిక దళము. ఈక్రింద కనుబరచిన శాఖలలో ఉద్యోగాలు కాళీగాయున్నవి.

రాయల్ ఇండియన్ నైమానిక దళము

ఫోటోగ్రాఫర్ (గ్రౌండ్).
సిగ్నల్స్ (రాడర్)
సిగ్నల్స్ (గ్రౌండ్)
ఎక్విప్ మెంట్
విద్య
ఎంజనియరింగ్—అకౌంట్స్
మోటర్ ట్రాన్స్‌పోర్ట్
అడ్మినిస్ట్రేషన్ (సాధారణం)
అడ్మినిస్ట్రేషన్ (కోడ్ మరియు సైఫర్)

జ్ఞాపక ముంచుకొనుడు ఆర్. ఐ. ఎ. యఫ్. లో సంపాదించిన అనుభవము శాంతి స్థాపనైన తరువాత అధిక లాభదాయకముగా నుండును. సివిల్ ఉద్యోగాలకు శిక్షణ పొందినవారే కావలసియుండరు. ఇదిగాక యుద్ధములో పాల్గొన్నవారికిగాను తమ అధీనము నందుండు శాఖలలో అనేక ఉద్యోగములను అట్లే పొడిగించుటకు ప్రభుత్వమువారు తగు ఏర్పాట్లు చేసినారు. దీనికి తోడు యుద్ధములో పాల్గొన్నవాడు యుద్ధానంతరము ఏవృత్తి వ్యాపారమునైనను చేయ ఇచ్ఛగించిన, వాటికి తగిన శిక్షణ యొసగు ఏర్పాట్లుకూడ చేసియున్నారు.

యోగ్యతల పూర్తి వివరములను ఈక్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకొనవచ్చును

స్టాఫ్ ఆఫీసర్ రిక్రూటింగు,
కిబ్బెర్ట్ రోడు, పెంబుర్రు
ఆర్. ఐ. ఏ. ఎఫ్. బి. డి (పైలట్సు) రిక్రూటింగు ఆఫీసరు,
పురుసేటు లైన్సు, మౌంట్ రోడ్, మదరాసు.
ఏ రిక్రూటింగు లేదా టెక్నికల్ రిక్రూటింగు ఆఫీసరుకైనా, పోస్టుకు, ప్రొవిన్షియల్ బోర్డు, పెనిన్సులా హౌస్, పోస్టు బాక్సు నెం. 1, మద్రాసుకైనను.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras.